teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 373 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 17 మే 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రవ్యాపంగా కురుస్తున్న వర్షాలపై ఆరా తీసిన సీఎం రేవంత్



వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి

ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు

హైదరాబాద్, మే 16 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌తో పాటుగా రాష్ట్రవ్యాపంగా కురుస్తున్న వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సచివాలయం నుంచి అన్ని విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం వర్షాలు, వర్ష ప్రభావంపై మాట్లాడారు. వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో



## బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో తెలంగాణవాసి

లేబర్ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్న నాగరాజు

నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ కాండిడేట్‌గా నాగరాజు పేరు ప్రకటన

తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణవాసి బరిలో నిలిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదరు నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ లేబర్ పార్టీ తమ పార్లమెంటరీ కాండిడేట్‌గా నాగరాజు పేరు ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ బౌండరీ కమిషన్ సూచనతో కొత్తగా ఏర్పడ్డ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. ప్రఖ్యాత సర్వే సంస్థ ఎలక్టోరల్ కాల్కులస్

మిగతా 2 లో

# ఇక సర్పంచ్ ఎలక్షన్స్

సర్పంచ్ పదవికి అర్హతలేటో.. తెలుసా..?

### త్వరలో ఎంపీటీసీలు, స్థానిక సంస్థల ఎన్నికలు

### తెలంగాణలో దాదాపు 12,700 గ్రామపంచాయతీలకు ఎలక్షన్స్




ఇప్పటికే తెలంగాణలో అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసాయి. ఇక సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. దీనికి నోటిఫికేషన్ జూన్ చివరి వారంలో వచ్చే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో ఉన్నటువంటి దాదాపు 12,700 గ్రామపంచాయతీలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. ఇదే తరుణంలో ఏ గ్రామంలో ఎలాంటి రిజర్వేషన్ వస్తుంది అనేది చాలా ఆసక్తికరంగా మారింది.

- 2 లో..



## ఈ నెల 18న కేబినెట్ సమావేశం

హామీల అమలుపై రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రీకరణ

తెలంగాణ కేబినెట్‌లో చర్చించనున్న ఐదు అంశాలు

పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు ఈ నెల 18న కేబినెట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఐదు అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్రీకరించింది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో ఈ హామీలపై నిర్ణయం తీసుకోనున్నారు.

హైదరాబాద్, మే 16 (తీన్మార్ న్యూస్):
తెలంగాణ కేబినెట్ లో చర్చించే ఐదు అంశాలు
1. హైద్రాబాద్ ఇక తెలంగాణకే రాజధాని: ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు హైద్రాబాద్ ను పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా 2014లో నిర్ణయించారు. ఈ గడువు 2024 జూన్ రెండో తేదీతో ముగుస్తుంది. దరిమిలా హైద్రాబాద్ ఇక నుండి తెలంగాణకు మాత్రమే రాజధానిగా ఉంటుంది. ఉమ్మడి రాజధానిగా హైద్రాబాద్ ఉన్నందున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక్కడ కేటాయించిన

మిగతా 2 లో




పాఠశాలల రీ ఓపెన్‌నాటికి

## సింగరేణి పాఠశాలల్లో సెంట్రల్ సిలబస్

అభిప్రాయ సేకరణలో సీబీఎస్ఈ విధానం వైపే కార్మికుల మొగ్గు

స్కూళ్ల రీఓపెన్ నాటికి ఏర్పాటు చేసేలా కసరత్తు

ముందుగా మూడు చోట్ల ప్రారంభించేలా సన్నాహాలు

తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): సింగరేణి ఉద్యోగులు, కార్మికుల పిల్లలకు సీబీఎస్ఈ (సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) విధానంలో విద్యను అందించేందుకు యాజమాన్యం కసరత్తు చేస్తోంది. ఇటీవల నిర్వహించిన అభిప్రాయ సేకరణలో చాలా మంది సీబీఎస్ఈ వైపే మొగ్గు చూపారు. దీంతో స్కూళ్ల రీఓపెన్ నాటికి ఈ విద్యావిధానాన్ని అమలు చేసేందుకు చర్యలు

మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన బీఆర్ఎస్

### సన్న వడ్లకు అనడం రైతుల్ని మోసం చేయడమే

ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డిపై కేసీఆర్ విమర్శలు

రైతు బంధు, పంట బోనస్ లాంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ టార్గెట్ చేసింది. మొదట ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించారు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు. ఆపై లోక్ సభ ఎన్నికలు రాగానే రైతు సమస్యలను లేవనెత్తుతూ కేసీఆర్ పొలం బాట పట్టి రైతులను పరామర్శించారు.



తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): తాజాగా కాంగ్రెస్ సర్కార్ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. సన్న వడ్లకు అనడం రైతుల్ని మోసం చేయడమే పార్లమెంటు ఎన్నికలు

మిగతా 2 లో



## ఆర్టీసీ బస్సుపై ఆకతాయిల దాడి

రాచలూర్ గేట్ వద్ద వెలుగులోకి సంఘటన

దాడిలో బస్సు అద్దాలు ధ్వంసం

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సంబంధించిన దృశ్యాలు

సంఘటనపై సీరియస్‌గా స్పందించిన ఎండీ సజ్జనార్

.. వివరాలు 2లో

## తెలంగాణకు నయా నయింలా తీన్మార్ మల్లన్న

తీన్మార్ మల్లన్న అనేక రకాల ఇబ్బందులు పెట్టాలని చూశాడు

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపణలు



జనగామ, మే 16 (తీన్మార్ న్యూస్): ఛానల్ పేరుతో బ్లాక్ మెయిలింగ్, బెదిరింపులకు పాల్పడుతున్న తీన్మార్ మల్లన్న తెలంగాణకు నయా నయింలా తయారయ్యాడని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం వరంగల్- ఖమ్మం- నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డితో కలిసి జనగామలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పట్టభద్రుల

మిగతా 2 లో

## జీవన్‌రెడ్డి మల్టీప్లెక్స్ స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ అధికారులు

ఆర్మూర్ నడిబొడ్డున ఆర్టీసీ స్థలంలో మాల్

ఆర్టీసీకి చెల్లించాల్సిన అద్దె బకాయిలు రూ.7.23 కోట్లు

ప్రభుత్వం మారడంతో బకాయిల కోసం ఆర్టీసీ ఒత్తిడి



హైదరాబాద్, మే 16(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, ఆర్మూర్‌లోని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మల్టీప్లెక్స్‌ని ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ నడిబొడ్డున ఆర్టీసీ స్థలంలో ఈ మాల్

మిగతా 2 లో



## కేజ్రీవాల్ ప్రకటనపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఈడీకి ఎదురుదెబ్బ

జూన్ 2న లొంగిపోవాలని కేజ్రీవాల్ కు కోర్టు ఆదేశాలు జారీ

.. వివరాలు 2లో



## మే 24కి కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ

న్యూ ఢిల్లీ, మే 16 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై విచారణను మే 24వ తేదీకి వాయిదా వేసింది ఢిల్లీ హైకోర్టు. కవిత్ బెయిల్ పై కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐకి నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కాం

మిగతా 2 లో

# ఇక సర్పంచ్ ఎలక్షన్స్




తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే తెలంగాణలో అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్స్ ముగిసాయి. ఇక సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. దీనికి నోటిఫికేషన్ జూన్ చివరి వారంలో వచ్చే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో ఉన్నటువంటి దాదాపు 12,700 గ్రామపంచాయతీలకు ఎలక్షన్స్ జరగనున్నాయి. ఇదే తరుణంలో ఏ గ్రామంలో ఎలాంటి రిజర్వేషన్ వస్తుంది అనేది చాలా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే షెడ్యూల్ ఏరియాలో 1281 గ్రామపంచాయతీలకు, ఎస్టీలకు రిజర్వ్ అయ్యాయి. గ్రామ పంచాయతీలో ఏ విధమైన రిజర్వేషన్ వస్తుంది అనేది అందరూ ఎదురు చూస్తున్నటువంటి అంశం. అలాంటి సర్పంచ్ ఎలక్షన్స్ లో పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి అర్హతలు ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం. 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని 14(1),15(3) గెజిట్ ప్రకారం వీళ్ళ పదవీకాలం ఐదు సంవత్సరాలు. జిల్లా గెజిట్ లో బిసి, ఎస్సీ, ఎస్టీ, మహిళల కోసం రిజర్వేషన్లు ప్రకటిస్తారు. అభ్యర్థి గ్రామపంచాయతీలో ఓటర్ అయి ఉండాలి. 21ఏళ్ల వయసు నిండి ఉండాలి. పోటీ చేసే అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉండరాదు. జైలు శిక్ష అనుభవించిన వారు అనర్హులు. మతిస్థిమితం లేని వారు పోటీకి అనర్హులు. ఐపీ కోసం కోర్టుకు దరఖాస్తు చేస్తున్న వ్యక్తులు కూడా అనర్హులే. ప్రభుత్వానికి చెందిన ఎలాంటి కాంట్రాక్టు పని పొంది ఉండరాదు. గ్రామపంచాయతీ తరపున పారితోషకం పొందే ప్రాక్టీషనర్ గా ఉండరాదు. సహకార సొసైటీలో మేనేజర్ లేదా కార్యదర్శిలు పోటీకి అనర్హులు. గ్రామపంచాయతీకి బకాయి ఉన్నా కానీ పోటీకి అనర్హులు. ప్రభుత్వ ఉద్యోగి పోటీలో ఉండరాదు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా వ్యక్తులు పోటీ చేయడానికి వీలు లేదు. పోటీ చేసే అభ్యర్థికి తప్పక బ్యాంక్ అకౌంట్ ఉండాలి. ఆ బ్యాంక్ అకౌంట్ నుంచే వ్యయ ఖర్చులను ఈసీకి చూపించాలి. ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదలైన నాలుగవ రోజు నుంచి పదవరోజు మధ్యలో నామినేషన్ వేయాలి. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 మధ్యలో మాత్రమే నామినేషన్ వేయాలి పోటీ చేసే వ్యక్తి నామినేషన్ పై తప్పక సంతకం చేయాలి. రిజర్వుడు అభ్యర్థులు అందుకు సంబంధించిన పత్రాలు అందజేయాలి. ఈ నియమాలు పాటించకపోతే వారిని అనర్హులుగా ప్రకటిస్తారు.

## బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల బరిలో తెలంగాణవాసి

**మొదటి పేజీ తరువాయి**

ప్రకారం.. నియోజకవర్గంలో 68 శాతం లేబర్ పార్టీ గెలవబోతుందన్న అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం బ్రిటన్‌లోనూ ఎన్ని కల హడావిడి మొదలైంది. భారత దేశంలో ఇప్పటికే ఎన్నికలు జరుగుతుండగా ఈ సంవత్సరంలోనే బ్రిటన్, అమెరికాలోనూ ఎన్నికలు ఉన్నాయి. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ -పాలస్తీ నా సంఘర్షణ, ప్రపంచవ్యా ప్తంగా ఆర్థికమాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జరుగుతున్న బ్రిటన్, అమెరికా ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. మధ్యతరగతి కుటుంబం నుంచి యూకే బరిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా శనిగరం గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన హనుమంతరావు నిర్మలాదేవి దంపతులకు ఉదరు నాగరాజు జన్మించారు. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదరు అంచెలంచలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనాశాస్త్రంలో పీజీ చేశారు. ప్రపంచ సమాజం, భావిత రాలపై ఆర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ప్రభావాన్ని ముందు గానే పసిగట్టిన ఐ పాలసీ ల్యాబ్స్ అనే థింక్‌ట్యాంక్‌ను నాగరాజు నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. అక్కడే స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, విస్తృత రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంతో అక్కడి ప్రజల్లో పట్టు సాధించారు. అక్కడ ఇప్పటి వరకు జరిగిన కొన్ని ఎన్నికల్లో లేబర్ పార్టీ ఎంపీలు వరుసగా గెలుస్తూ వస్తున్నారు. ఈ నెల జరిగిన కౌన్సిలర్, రాష్ట్ర మేయర్ ఎన్నికలోనూ లేబర్ పార్టీ ఘనవిజయం సాధించింది. దీనితో తెలుగు ముద్దు బిడ్డ ఉదరు నాగ రాజు కూడా బ్రిటన్ పార్ల మెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తుందని లండన్ ప్రతినిధి వీఎంరెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన బీఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి**

ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అనడం రైతులను మరోసారి వంచించడం, మోసం చేయడమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను కేసీఆర్ తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే బోనస్ ఎట్లా ప్రకటిస్తదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ప్రకటన ద్వారా రాష్ట్ర రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందన్నారు. ఓట్లు పడంగానే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిపోయింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**లోక్సభ ఎన్నికలకు ముందు ఎందుకు చెప్పలేదు..**

ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు అన్నారు. ఇప్పటికీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చాలా ఆగ్రహంతోనే ఉన్నారు. అసలే రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా కూడా ఇయ్యకుండా రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని విమర్శించారు. రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నిరసన చేపట్టాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల కోసం పోరాడుతుందని, పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని గులాబీ బాస్ కేసీఆర్ బుధవారం నాడు పిలుపునిచ్చారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏడిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర రైతులకు భరోసా కల్పించడానికి ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బీఆర్ఎస్ శ్రేణులు పోయి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ బస్సుపై ఆకతాయిల దాడి

తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొందరు ఆకతాయిలు ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. హైదరాబాద్ నగర శివారులోని రాచలూర్ గేట్ వద్ద ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. యువకులు చేసిన దాడిలో బస్సు అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా ఈ సంఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సీరియస్ అయ్యారు. ఆర్టీసీ బస్సు అద్దాలను ధ్వంసం చేసిన వారిపై ఎండీ సజ్జనార్ మండిపడ్డారు. బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో నిందితులపై హిస్టరీ షీట్స్ కూడా తెరుస్తామని ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టులో ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. బస్సు అద్దాలను ధ్వంసం చేసిన యు-వకుల వీడియోను కూడా ఆయన పోస్టు చేశారు. ఎక్స్‌లో పోస్టు పెట్టిన ఎండీ సజ్జనార్.. రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారని చెప్పారు. ఈ సంఘటనలో బస్సు అద్దాలు ధ్వంసం అయ్యాయన్నారు. బస్సుపై దాడి చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాయనీ రాచకొండ కమిషనరేట్ పరిధిలో ని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు కూడా చేశారని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చెప్పారు. పోలీసుల విచారణ తర్వాత బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ అన్నారు. ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి అనీ వాటిని సంరక్షించుకోవాల్సింది కూడా ప్రజలే అన్నారు. ప్రజల ఆస్తులపై దాడి చేయడం శ్రేయస్కరం కాదని చెప్పారు. బస్సు డ్యామేజ్ ఖర్చులను కూడా నిందితుల నుంచే వసూలు చేస్తామని ఈ సందర్భంగా ఎండీ సజ్జనార్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## మే 24కి కవిత బెయిల్ పిటిషన్ విచారణ వాయిదా

**మొదటి పేజీ తరువాయి**

ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు కవిత. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు ఈనెల 20వరకు కవితకు రిమాండ్ విధిస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో మరోసారి బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు ఆశ్రయించారు కవిత. లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో దాదాపు 46 రోజులుగా కవిత తీహార్ జైల్లోని కాంప్లెంక్స్ 6 (మహిళ ఖైదీలు ఉండే కాంప్లెక్స్) లో ఉంటున్నారు. కోర్టు అనుమతితో పలు పుస్తకాలను చదువుతూ ధ్యానం, ఆధ్యాత్మిక చింతనలో గడుపుతున్నారు. కాగా తనను ఈడీ, సీబీఐ అరెస్ట్ చేయడాన్ని సవాల్ చేస్తూ, బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన మధ్యంతర, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను ఇప్పటికే కోర్టు తిరస్కరించింది. దీంతో ఢిల్లీ హైకోర్టును ఆమె ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై ఇటీవల విచారణ జరిపిన జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది.

## రాష్ట్రవ్యాపంగా కురుస్తున్న వర్షాలపై ఆరా తీసిన సీఎం రేవంత్

**మొదటి పేజీ తరువాయి**

సూచించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మణికొండ, షేక్‌పేట, గచ్చిబౌలి, ఖైరతాబాద్, దిల్‌సుఖ్‌నగర్, లక్డీకపూల్, పంజాగుట్ట తదితర ఏరియాల్లో వాన పడుతోంది. దీంతో నగరంలోని రోడ్లు నీటితో నిండిపోయాయి. ఫలితంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ లో సుమారు గంట నుంచి ఏకధాటిగా వాన పడుతోంది. దీంతో రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. ప్రజల కోసం %+ఎవీజ% టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులో ఉంచింది. %+ఎవీజ-ణ=ఖీ% సహాయం కోసం 040-21111111 లేదా 9000113667కు ఫోన్ చేయాలని పేర్కొంది. వర్షం వేళ అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావొద్దని సూచించింది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కుల గణన చేయాలి

**ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ముదిరాజ్ ల రిజర్వేషన్ పరిష్కరించాలి**

**మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్**



హైదరాబాద్, మే 16 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేసి పంచాయితీ రాజ్,ఎంపిటిసి, జెడ్పీటీసీ రిజర్వేషన్ల ను 50 శాతానికి పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశంను స్థానిక ఎన్నికలలోపే పరిష్కరించాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టో లో స్థానిక సంస్థల రిజర్వేషన్ల ను 22 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని ప్రభుత్వం అనడం జరిగిందని,ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశం ను ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచారని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వయంగా సభలు, సమావేశాల్లో పలు సందర్భాల్లో ప్రస్తావించడం జరిగిందని గుర్తు చేశారు.ముదిరాజ్ లకు ఇచ్చిన మాట ప్రకారం రిజర్వేషన్ అంశం పరిష్కారం కాకుంటే రానున్న కాలంలో అన్ని ముదిరాజ్ సంఘాలను కలుపుకుని మెపా ఆధ్వర్యంలో రిజర్వేషన్ సాధనకై ఉద్యమిస్తామని మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు.

## పాఠశాలల రీ ఓపెన్‌నాటికి సింగరేణి పాఠశాలల్లో సెంట్రల్ సిలబస్

**మొదటి పేజీ తరువాయి**

చేపట్టినట్లు సమాచారం.

**49 ఏళ్లుగా విద్యాబోధన**

తెలంగాణలోని ఆరు జిల్లాల్లో విస్తరించిన సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాల్లో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 49 ఏళ్ల కింద స్కూళ్లను ఓపెన్ చేశారు. కార్మికుల పిల్లలకు విద్యను అందించేందుకు ప్రతి ఏరియాలో 1975లో ఓ స్కూల్‌ను ప్రారంభించారు. ఇందులో సింగరేణి కార్మికుల పిల్లలకు ఫ్రీగా చదువు చెబుతుండగా, ఇతరులకు మాత్రం తక్కువ ఫీజులు వసూలు చేస్తూ ప్రాథమిక స్థాయి నుంచి హైస్కూల్ వరకు విద్యను అందిస్తున్నారు.

వీటితో పాటు శ్రీరాంపూర్ ఏరియాలో ఓ పాలిటెక్నిక్ కాలేజీ, కొత్తగూడెంలో మహిళ కాలేజ్‌ను నడుపుతున్నారు. తర్వాత విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో కొన్ని స్కూళ్లను ఎత్తి వేశారు. ప్రస్తుతం గోలేటి (బెల్లంపల్లి), మందమర్రి, శ్రీరాంపూర్ సీసీసీ, యైటింక్లైయిన్, సెక్టార్ 2 (గోదావరిఖని), భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ప్రాంతాల్లోని హైస్కూళ్లలో సుమారు 9 వేల మంది వరకు స్టూడెంట్లు చదువుతున్నారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ టీచర్లు కలిసి సుమారు 250 మందికిపైగా ఉంటారు. ఇందులో బోధన, బోధనేతర సిబ్బందికి సింగరేణి సంస్థే వేతనాలు చెల్లిస్తోంది. ఈ స్కూళ్లలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం సాగుతోంది.

**సీబీఎస్ఈ సిలబస్ కోసం డిమాండ్**

సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ విద్యావిధానం ప్రవేశపెట్టాలని ఉద్యోగుల నుంచి కొన్ని రోజులుగా డిమాండ్ పెరిగింది. సింగరేణిలో కొత్తగా సుమారు 20 వేల మంది వరకు ఉద్యోగులు జాయిన్ అయ్యారు. వీరంతా ఉన్నత విద్యను అభ్యసించి వచ్చినవారే. వారి పిల్లలకు సీబీఎస్ఈ సిలబస్ కోసం పట్టుబడుతున్నారు. సింగరేణి కార్మికులతో పాటు ఇటీవల జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లోనూ కార్మిక సంఘాలన్నీ సీబీఎస్ఈ సిలబస్ కోసం డిమాండ్ చేశాయి. కొత్తగూడెం, రామగుండం, బెల్లంపల్లి రీజియన్‌లో ఒక్కో చోట సీబీఎస్ఈ విద్యను అందించాలని డిమాండ్ చేస్తున్నారు. సింగరేణి సీఎండీగా బాధ్యతలు చేపట్టిన బలరాంనాయక్ సైతం కేంద్రీయ విద్యావిధానంపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో కార్మికుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఫైనల్ డెసిషన్ తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కావడంతో స్కూళ్ల రీ ఓపెన్ నాటికి సీబీఎస్ఈ సిలబస్ విధానం అందుబాటులోకి తీసువచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విద్యాబోధనకు ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్, పూర్తిస్థాయి ఫ్యాకల్టీ, సెంట్రల్ లైబరీ, డిజిటల్ సిస్టం వంటి అధునాతన సౌలత్‌లు అవసరం ఉంటాయి.

**సిలబస్‌పై అభిప్రాయ సేకరణ**

సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ విధానం అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాల నుంచి డిమాండ్ రావడంతో ఇటీవల అభిప్రాయ సేకరణ చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా ఉన్న తొమ్మిది స్కూళ్లలో కార్మికుల పిల్లలు ఎంత మంది చదువుతున్నారు ? సీబీఎస్ఈ సిలబస్ వైపు ఎందరు మొగ్గు చూపుతున్నారు ? స్టేట్ సిలబస్ కావాలని ఎందరు కోరుకుంటున్నారన్న వివరాలు సేకరించింది. ఈ విషయంపై మార్చి 26న జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా ఏప్రిల్ 1న సేకరించిన వివరాలను కార్పొరేట్ ఆఫీస్‌కు అందజేశారు. ఎక్కువ మంది సీబీఎస్ఈ సిలబస్ వైపు మొగ్గు చూపడంతో స్కూళ్ల రీఓపెన్ నాటికి ఈ సిలబస్‌లో విద్యాబోధన చేసేలా సింగరేణి యాజమాన్యం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

**రీ ఓపెన్‌నాటికి సెంట్రల్ సిలబస్**

సింగరేణి ఎన్నికల్లో మా యూనియన్ తరఫున ఇచ్చిన హామీ మేరకు స్కూళ్లలో సీబీఎస్ఈ సిలబస్ అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. యూనియన్ ముఖ్య నేతలు ఇప్పటికే యాజమాన్యంతో చర్చించారు. అన్ని స్కూళ్లలో అమలుకు సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. సీబీఎస్ఈ ద్వారా కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య అందుతుంది. స్కూళ్ల రీ ఓపెన్ నాటికి ఈ సిలబస్ అందుబాటులోకి వస్తుంది.

## జీవన్ రెడ్డి మల్టీప్లెక్స్ను స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

ఉంది. ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకుని జీవన్రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ పేరిట భవన నిర్మాణం చేపట్టి సినిమా హాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో సంవత్సరం ప్రాతిపదికన ఆర్టీసీకి చెల్లించాల్సిన అద్దె బకాయిలు రూ.7.23 కోట్లకు చేరటంతో సంస్థ అధికారులు లీజుదారు సంస్థకు నోటీసులు ఇస్తూ వచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పట్టించుకోలేదు. ప్రభుత్వం మారడంతో బకాయిల కోసం ఆర్టీసీ ఒత్తిడి చేసింది. అయితే జీవన్ రెడ్డి హైకోర్టుకు వెళ్లారు.

**విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఆర్టీసీ స్థలం లీజుకు**

చివరికి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో చేసుకున్న అద్దె ఒప్పందాన్ని టీఎస్ఆర్టిసి యాజమాన్యం రద్దు చేసింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బస్ స్టేషన్ సమీపం లోని ఆర్టీసీ స్థలంలో ఉన్న జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం సాయంత్రం సంస్థ స్వాధీనం చేసుకుంది. ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్ఫర్(బీవోటీ) కింద 01.06.2013న లీజ్కు తీసుకుంది. 2017లో విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి టేక్ఓవర్ చేసుకుని షాపింగ్ మాల్కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ గా పేరుపెట్టారు. థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజ్కు ఇచ్చారు. ఒప్పందం ప్రకారం అద్దె చెల్లించకుండా ఎగవేత ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదు. గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయి సంస్థకు పడింది. నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించింది. ఆ తర్వాత షోకాజ్ నోటీసులు పంపించడంతో గత ఏడాది డిసెంబర్ లో విడతల వారీగా రూ.2.40 కోట్లను కట్టింది. షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ హైకోర్టును వారు ఆశ్రయించారు. టీఎస్ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారు. ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అది ప్రజల డబ్బు అని స్పష్టం చేసింది. బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించింది. నెల రోజుల గడువు పూర్తయిన మొత్తం బకాయిను ఆ కంపెనీ చెల్లించలేదు. ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్లో ఉన్నాయి.

**బకాయిలు చెల్లించాల్సిదేనని తేల్చిన హైకోర్టు**

బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులు, అద్దె ఒప్పంద నిబంధనల ప్రకారం విష్ణుజిత్ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టీఎస్ఆర్టీసీ స్వాధీనం చేసుకుంది. టీఎస్ఆర్టీసీ ప్రజల సంస్థ. అద్దె బకాయిల విషయంలో సంస్థ ఏమాత్రం రాజీ పడటం లేదు. నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ప్రకటించారు.'

## ఏసీబీ వలలో ఇద్దరు అధికారులు

**లంచం తీసుకుంటూ పట్టుబట్ట అవినీతి అధికారులు**

**రూ.30 లంచం వ్యవసాయ.. 20వేల రూ. లంచం విద్యుత్ అధికారులు తీసుకుంటూ..**





ఏసిబి అధికారులకు పట్టుబడ్డ జిల్లా ఆర్టిజన్ (గ్రేడ్-%××%) అధికారి

తెలంగాణ బ్యూరో, మే 16 (తీన్మార్ న్యూస్): ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం రూ.30 వేలు లంచం తీసకుంటూ వ్యవసాయాధికారి ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ కె.సెదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూరా క్యాంప్ గ్రామానికి చెందిన రైతు వంగా నరేశ్ ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం నర్సాపూర్ వ్యవసాయాధికారి అనిల్ కుమార్‌ను సంప్రదించాడు. దీనికి ఏవో అనిల్‌కుమార్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి లంచం తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ కనెక్షన్ అందించడానికి ఇరవై వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు పట్టుబడ్డ మల్లారెడ్డిపల్లి గ్రామం చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా ఆర్టిజన్ (గ్రేడ్-%××%) అధికారి నడింపల్లి వేణు కుమార్ ను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు.

## ఈ నెల 18న కేబినెట్ సమావేశం

**మొదటి పేజీ తరువాయి**

భవనాలను జూన్ రెండో తేదీ తర్వాత స్వాధీనం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్ లో ఉన్న అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు సీఎం.

2. రూ. 2 లక్షల రుణమాఫీ: రూ. 2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. 2024 ఆగస్టు 15 లోపుగా ఈ హామీని నెరవేరుస్తామని రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో స్పష్టం చేశారు.ఈ దిశగా చర్యలు చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. రుణమాఫీకి అవసరమైన నిధులను సమీకరించాలని అధికారులను ఆదేశించారు. రుణమాఫీపై ఇతర రాష్ట్రాల్లో అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ఈ విషయాలపై కేబినెట్ లో తుది నిర్ణయం తీసుకోనుంది.

3. ఉద్యోగుల బదిలీలు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై కేబినెట్ లో చర్చించనున్నారు. 9, 10 షెడ్యూల్ సంస్థల విభజన వంటి అంశాలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. మరో వైపు రెండు రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పరస్పర బదిలీలు కోరుకుంటే వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

4. రాష్ట్ర విభజన పదేళ్ల వేడుకలు: తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 2024 జూన్ రెండో తేదీకి పదేళ్లు పూర్తి కానుంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సోనియా గాంధీని ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

5. ధాన్యం కొనుగోలు: ఇటీవల కురిసిన వర్షాలతో వరి ధాన్యం తడిసింది. తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించనున్నట్టుగా ప్రకటించింది. తడిసిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లింపుపై కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. మరో వైపు ఖరీఫ్ సీజన్ ప్రణాళికపై కూడ చర్చించనున్నారు.

## తెలంగాణకు నయా నయింలా తీన్మార్ మల్లన్న

**మొదటి పేజీ తరువాయి**

సన్నాహక సమావేశంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ అనేక సందర్భాల్లో తీన్మార్ మల్లన్న తనను అనేక రకాల ఇబ్బందులు పెట్టాలని చూశాడని తెలిపారు. ఉన్నత విద్యావంతుడు రాకేశ్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ 'చార్‌సౌబీస్' గాడిని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టిందని విమర్శించారు. అందుకే విద్యావంతులు, మేధావులు ఆలోచించుకొని ఓటు వేయాలని సూచించారు. అధికార పార్టీకి జీహుజూర్ అనే తీన్మార్ మల్లన్న కావాలో.. నిరుద్యోగుల గొంతుకగా ప్రశ్నించే రాకేశ్‌రెడ్డి కావాలో విజ్ఞతతో ఆలోచించాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎప్పుడు కీలక సమయంలో ఎన్నిక వచ్చినా ప్రజలంతా బీఆర్ఎస్ వైపు నిలబడ్డరని పల్లా అన్నారు. గత ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా 70 మంది పోటీపడ్డారని అయినప్పటికీ తనను గెలిపించారని తెలిపారు. ఇప్పుడు కూడా ప్రజలు రాకేశ్ రెడ్డిని ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పింది. కానీ ఇవ్వలేదని పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. 50 వేల మెగా డీఎస్సీ వేస్తామని చెప్పారు ఏమైందని ప్రశ్నించారు. 10 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి మభ్యపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ అసమర్థ పాలనతో ఇప్పటికే తెలంగాణకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంపై నాలుగు సార్లు గులాబీ జెండా ఎగరేశామని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. మోసకారులను, బ్లాక్‌మెయిలర్లను దూరం పెట్టి విద్యావంతులకు పట్టంగట్టే పరంపర మళ్లీ కొనసాగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

## కేజ్రీవాల్ ప్రకటనపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఈడీకి ఎదురుదెబ్బ

న్యూ ఢిల్లీ, మే 16 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రకటనపై సుప్రీంకోర్టుకు వెళ్లిన ఈడీకి ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్ ప్రకటనపై %జుణ% (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేసింది. దానిపై కోర్టు విచారణకు నిరాకరించింది. ప్రజలు ఆప్‌కి ఓటేస్తే జూన్ 2న తాను మళ్లీ జైలుకు వెళ్లనని అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను పరిగణనలోకి తీసుకోవడానికి ఎస్సీ (సుప్రీంకోర్టు) నిరాకరించింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కేజ్రీవాల్ తన పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో జూన్ 2న మళ్లీ జైలుకు వెళ్లాల్సి ఉంటుందని చెప్పారు. తమ పార్టీ నేతలు కష్టపడి జూన్ 4న ఇండియా కూటమి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు. ఆప్‌ని విచ్ఛిన్నం చేసేందుకే బీజేపీ తనను జైలుకు పంపిందని కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ ప్రయత్నాలు విఫలమయ్యాయని మా పార్టీ మరింత సంఘటితమైందని అన్నారు. ఈడీ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రజలు ఆప్‌కి ఓటు వేస్తే జూన్ 2న మళ్లీ జైలుకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఎన్నికల ర్యాలీల్లో కేజ్రీవాల్ చేసిన ప్రసంగాన్న కోర్టు దృష్టికి తీసుకెళ్లగా ఇది అతని అవగాహన, మేము ఏమీ చెప్పలేమని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మే 10న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# అభివృద్ధి అంశాలు లేకుండానే ఎన్నికలు

70 శాతం సీట్లకు పైగా స్థానాలకు లోక్‌సభ ఎన్నికలు పూర్తికాగా, ఎన్నికల ప్రచారం గతి తప్పుతున్నట్టు స్పష్టం అవుతుంది. ఎన్నికల్లో ప్రజాతీర్పుపై ఎంతో భరోసాతో ప్రచారం ప్రారంభించిన కీలక నేతలు ఆత్మరక్షణలో పడి తమ రాజకీయ మనుగడ కోసం విలువలకు తిలోదకాలిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. 'ఇండియా' కూటమి ద్వారా నరేంద్ర మోడీ ప్రభంజనాన్ని అడ్డుకోగలననే ధీమాతో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు తమ కుటుంబానికి బలీయమైన రెండు నియోజకవర్గాలలో ఎక్కడినుండి పోటీ చేయాలో తేల్చుకోలేక, చివరకు ఒక చోట నుండి పోటీ చేస్తున్న దృశ్యం కనిపిస్తున్నది. 1980 నుండి గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉండటమే కాకుండా వరుసగా ఐదుసార్లు సోనియా గాంధీని ఎన్నుకున్న రాయబరేలి కేవలం సురక్షిత స్థానం అని మాత్రమే ఎంచుకొన్నట్లు స్పష్టం అవుతుంది. వరుసగా ఐదోసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాహుల్ చెల్లెలు ప్రియాంక గాంధీని ఎన్నికల్లో దింపేందుకు ప్రధాని మోడీ చేస్తున్న 'కుటుంబ రాజకీయాలు' విమర్శలకు భయపడి వెనుకడుగు వేసినట్టు కూడా తెలుస్తున్నది. ఒక వంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార సభలలో 'యువరాజు' (రాహుల్ గాంధీ)ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తుండగా, ఆయన మాత్రం తన సీటు విషయంలో తికమక పడుతున్నట్లు వెల్లడవుతున్నది. ఎందుకంటె రాయబరేలి, అమేథీ సీట్లను గెల్చుకోవడం ద్వారా మాత్రమే ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ తన ఉనికి కాపాడుకోగలదు. వరుసగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అనేక ప్రాంతీయ పార్టీల మనుగడ ప్రశ్నార్ధకం కాగలదు అనే అంశం ఈ సందర్భంగా పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. ఉంటె తమతో కలిసి ఉండాలి లేదా అటువంటి వారి ఉనికి ప్రశ్నార్థకం కాగలదని హెచ్చరికలను ప్రధాని స్వయంగా ఇచ్చినట్లయింది. ఎన్నికల పొత్తుకోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో జూన్ 4 తర్వాత ఒడిశాలో బిజెడి ఉనికి ప్రశ్నార్థకం కాగలదని ఈ సందర్భంగా సంకేతం ఇవ్వడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు సైతం అటువంటి హెచ్చరికలు వెలువడుతున్నాయి. నేడు జెఎంఎం అధినేత హేమంత్ సొరేన్, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వంటి వారు ఇటువంటి హెచ్చరికలను ఖాతరు చేయకుండా కాంగ్రెస్‌తో పొత్తులు చేసుకున్న కారణంగానే జైళ్లలో గడపాల్సి వస్తుందని మరచిపోలేము. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సైతం అందుకోసమే జైలుకు వెళ్లాల్సి వచ్చిందని స్వయంగా కెసిఆర్ ఆరోపిస్తున్నారు. ఇటువంటి సవాళ్ళను కేజ్రీవాల్, ఉద్ధవ్ థాక్రే, శరద్ పవర్, హేమంత్ సొరెన్, కెసిఆర్ వంటి వారు ధైర్యంగా ఎదుర్కొనే ప్రయత్నం చేస్తున్నారు. మరోవంక ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం పాకిస్తాన్, ముస్లింల చుట్టూ తిరుగుతూ ఉండటం విస్మయం కలిగిస్తోంది. మన సరిహద్దుల్లో ఇంకా రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలను సైతం చేబడుతున్న చైనా గురించి మాట్లాడే ధైర్యం చేయడం లేదు. కానీ రాహుల్ గాంధీ గెలుపొందాలని పాకిస్తాన్ కోరుకుంటుందని అంటూ అక్కడ అధికారం కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్ మంత్రివర్గంలో పని చేసిన ఒకరి మాటలను పట్టుకొని ప్రచారం చేయడం గమనిస్తే తమ ప్రభుత్వ పనితీరు ఆధారంగా మరోసారి గెలుపొందగల నమ్మకం సడలుతుందా అనే ప్రశ్న తలెత్తుతుంది. సామ్ పిట్రో, మణిశంకర్ అయ్యర్ వంటి కాలంచెల్లిన నాయకులు ఎన్నికల సమయంలో చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలు పార్టీని ఇరకాటంలో పడవేస్తున్నా బిజెపికి బలమైన ప్రచార ఆయుధాలు సమకూరుస్తున్నా అటువంటి వారిని కట్టడి చేయడంలో రాహుల్ ఓ విధంగా నిస్సహాయంగా కనిపిస్తున్నారు. తనదారి తనదే గాని, మొత్తం పార్టీని తనతో తీసుకెళ్లడంలో మొదటి నుండి విఫలమవుతున్నారు. అందుకనే రాహుల్ నాయకత్వం సామర్థ్యంపై కాంగ్రెస్‌లోనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత్‌కు మాత్రమే కాకుండా అనేక దేశాలకు ఆందోళనకరంగా మారిన చైనా ధోరణులను కట్టడి చేసేందుకు దృఢవైఖరిని అవలంబించలేకపోతున్నాము. ముఖ్యంగా వాణిజ్యలోటు ప్రతి ఏడాది పెరుగుతున్నా తగ్గించే ప్రయత్నం చేయలేకపోయాము. కీలక రంగాలలో చైనా పై ఆధారపడటం జాతీయ భద్రతకు ప్రమాదరకరమనే హెచ్చరికలను పట్టించుకోలేక పోతున్నాం. భారత్ అని బూచిని చూపి పాకిస్తాన్‌లో ఇప్పటి వరకు రాజకీయాలను శాసిస్తూ వస్తున్న సైన్యం ఆధిపత్యానికి గండిపడుతోంది. కానీ భారత్ నాయకత్వం మాత్రం పాకిస్తాన్ బూచి చూపిస్తూ ఇక్కడ తమ రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలలో తమ నాయకత్వంపై ఓ విధమైన 'అసహనం', 'అవిశ్వాసం' వెల్లడి కావడం నేడు భారత రాజకీయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా భావించవచ్చు. బిజెపి అభ్యర్థులలో నాలుగోవంతు మంది ఎన్నికల సమయంలో పార్టీలో చేరినవారే. నిన్నటి వరకు తాము అవినీతిపరులుగా, ప్రజావ్యతిరేకమైన వారుగా విమర్శలు కురిపించిన వారి విజయం కోసం ఇప్పుడు తామెందుకు పని చేయాలనే నిర్లిప్తత ఆ పార్టీ శ్రేణులలో వ్యక్తం అవుతుంది. తమపై దాడులకు తలపడిన వారు కొందరు ఇప్పుడు తమ అభ్యర్థులుగా రావడాన్ని సహించలేకపోతున్నారు. సుమారు 120 మంది ప్రస్తుత ఎంపిలను, వారిలో పలువురు తిరిగి గెలుపొందే అవకాశం ఉందని అంతర్గత సర్వేలు వెల్లడించినప్పటికీ తిరిగి సీటు ఇవ్వకుండా మార్చడం బిజెపిలో అంతర్గతంగా నాయకత్వం ధోరణుల పట్ల అసహనం వ్యక్తం అవుతుంది. ఇటువంటి ధోరణి కాంగ్రెస్‌తో పాటు పలు ప్రాంతీయ పార్టీలలో సైతం వెల్లడి అవుతుంది. పార్టీతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులు బలమైన పార్టీ నాయకులను కాదని పార్టీ అభ్యర్థులుగా పోటీకి దిగడాన్ని ఆయా పార్టీల శ్రేణులు తమాయించుకోలేకపోతున్నారు. తాము ఆయా పార్టీల జాతీయ నాయకులకు 'ముడుపులు' చెల్లించి తాను సీటు కొన్నానని అర్ధాంతరంగా చివరి నిమిషంలో పార్టీలో చేరి, సీటు కైవసం చేసుకున్న పలువురు అభ్యర్థులు స్థానికంగా ప్రచారం చేసుకొంటూ ఉండటంతో ఆయా పార్టీల నాయకులు తలలుపట్టుకోవలసి వస్తుంది. నాలుగైదు ఏళ్లుగా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ, నిలదొక్కుకొంటూ వస్తుంటే ఇప్పుడు ఎన్నికల సమయంలో పార్టీకి సంబంధం లేని వ్యక్తిని అభ్యర్థిగా తీసుకు రావడం, ఆ అభ్యర్థి ఎన్నికల అనంతరం కనిపించని పరిస్థితి నెలకొనడం ఇప్పుడు పలు చోట్ల, పలు పార్టీలలో జరుగుతుంది. ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా బిజెపి బలహీనపడితే తమ సీట్లు పెంచుకోవాలనే ఎత్తుగడ కాంగ్రెస్‌లో ప్రధానంగా కనిపిస్తున్నది. బిజెపి ప్రచారం అంతా ప్రధాని మోడీ చుట్టూ జరుగుతుంది. 'మోడీ గ్యారంటీ' పేరుతో ప్రచారం చేస్తున్నారు. కేవలం ఆయనకున్న ప్రజాదరణ ఆధారంగానే ఆ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో విజయం పొందే ప్రయత్నం చేస్తున్నారు. అందుకనే అభ్యర్థులు ఎవరైనా సంబంధం లేదన్న విధంగా వ్యవహరిస్తున్నారు. మోడీ మంచి పాలన అందించడంలో విఫలమయ్యారని, ప్రజల కీలక సమస్యలను పట్టించుకోవడం లేదని భావించేవారు.

# దేవరకొండలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

## – పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



దేవరకొండ, మే 16(తీన్మార్ న్యూస్): దేవరకొండ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని రైతులనుదేశించి మాట్లాడిన దేవరకొండ మాజీఎమ్మెల్యే రైతులు పండించిన వరి ధాన్యంను వెంటనే కొనాలని, వడ్లకు రూ.500 ల బోనస్ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దేవరకొండ పట్టణములో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సన్న వడ్ల కు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడం, దగా చేయడమే అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది అని ఆయన ప్రశ్నించారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వంచించింది అని తెలిపారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పెడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రెగటి మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, వేలుగురి వల్లపు రెడ్డి, రమావత్ దస్రు నాయక్, లోకసాని తిరుపతయ్య, గాజుల ఆంజనేయులు, నట్వ గిరిధర్, కేసని లింగా రెడ్డి, బొయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్ల బాలయ్య, నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ రమేష్, కేతవత్ శంకర్, జర్పుల లోక్య నాయక్, రమావత్ తులిసిరాము, వింజమూరి రవి, దండేకర్ ప్రసాద్, పొట్ట మదు, నల్లగసు సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు



పెబ్బేరు, మే16(తీన్మార్ న్యూస్): వరి ధాన్యానికి క్వింటాలు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మాజీ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు గురువారం సుభాష్ చౌరస్తాలో పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి, విశ్వరూపం, జగన్నాథం నాయుడు, సంతోష్, ఎద్దుల సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

## – ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





దేవరకొండ, మే 16(తీన్మార్ న్యూస్): పట్టణ కేంద్రంలోని పిపిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీనియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తో పాటు హాజరై సభను ఉద్దేశించి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనీ అన్నారు. రాజ్యాంగాన్ని నాశనం చేయాలని బీజేపీ కుట్ర, రాజ్యాంగాన్ని నాశనం చేసి గిరిజనులు, దళితులు, వెనుకబడిన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ కోరుకుంటుంది అని ఆరోపించారు. బీజేపీ గెలిస్తే ప్రభుత్వ రంగాన్ని మొత్తం ప్రైవేటీకరించడం ఖాయమన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికల అత్యంత కీలకమైనవి బీజేపీ ప్రభుత్వం వల్ల దళిత, గిరిజనులు, బలహీన వర్గాల హక్కులు, వారికి రావాల్సిన వాటా కూడా నష్టపోయే ప్రమాదం కనిపిస్తోంది. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్లను తొలగించేందుకు బీజేపీ ఆత్రుతతో అవకాశం కోసం ఎదురు చూస్తోంది. దళిత, గిరిజన, బహుజనులకు దేశంలో అషామాషీగా రిజర్వేషన్లు రాలేదు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ నాయకులు అమలు చేయడం వల్లే రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. దళిత, గిరిజన, బహుజనల్లో మార్పు అంటూ వచ్చిందంటే అది రిజర్వేషన్ల వల్లనే. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయాల్లో అట్టడుగు వర్గాలకు అవకాశాలు దక్కింది అంటే రిజర్వేషన్ల వల్లనే అని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న ను మొదటి ప్రాధాన్యతతో ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి. ఎస్ఎల్బిసి కల నెరవేరబోతున్నది. పదేండ్లుగా పడావుపడ్డ ఎస్ ఎల్ బి సి టన్నెల్ పనులను తిరిగి ప్రారంభిస్తున్నాం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నల్గొండ రైతుల కన్నీరు తూడుస్తాం, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతీ ఎకరాకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు త్రాగునీరు అందిస్తార దేవరకొండ నా గుండెల నిండా ఉంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.


# విద్యుత్ షాక్ తో ఎలక్ట్రిషియన్ మృతి



పెబ్బేరు, మే 16(తీన్మార్ న్యూస్): విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం పెబ్బేరు మండలం కంచిరావుపల్లి వద్ద స్నేహ ఫామ్స్ ప్రవేట్ లిమిటెడ్ కంపేని దగ్గర చోటు చేసుకుంది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాలు ఎర్రవల్లి మండలం, పుటాన్ దొడ్డికి చెందిన నరసింహ (35) కంచిరావుపల్లి వద్ద గల స్నేహ ఫామ్స్ ప్రవేట్ లిమిటెడ్ చికెన్ కంపెని కోళ్ల షెడ్డులో గత 2సం,లుగా ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారు. షెడ్డులో విద్యుత్ సమస్య ఉండటంతో పవర్ ఆఫ్ చేసి సరిచేసేందుకు విద్యుత్ స్థంభం ఎక్కాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా కావడంతో మృతి చెందారు. మృతుడి భార్య బంగి పల్లవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి గోశాల పూజ కార్యక్రమం

## – గోశాల వ్యవస్థాపకులు ఏర్పుల రాములు విరాట్ యాదవ్




వనపర్తి ప్రతినిధి, మే 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శుక్రవారం రోజున జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం అయినా, వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన శుభదినం సందర్భంగా గ్రామంలో శ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో ఏర్పాటు చేస్తున్న జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోశాల ను పూజ కార్యక్రమం నిర్వహిస్తునట్టు గోశాల వ్యవస్థాపకుడు ఏర్పుల రాములు విరాట్ యాదవ్ తెలియజేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల దాకా వీరాంజనేయ స్వామి మాల ధరించిన స్వాములతో పూజ, భజన, కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ గోవు యొక్క ప్రతి అణువణువులో చతుర్దశ భువనాలు, సర్వ దేవతలు, పితృ దేవతలు,సర్వ శాస్త్రాలు నివసించి ఉంటవి అని, కావున గో సేవ చేయడం వల్ల సర్వ దేవతల అనుగ్రహాన్ని పొందవచ్చు అని, ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, పెద్దలు, భక్తులు, యువకులందరు పాల్గొని వీరాంజనేయ స్వామి, జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి దివ్య ఆశీస్సులను పొందాలని కోరారు.

# ఘనంగా సట్టు తిరుమలేష్ రజిని దంపతుల పెళ్లిరోజు వేడుకలు







రాజాపేట, మే 16(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ సట్టు తిరుమలేష్ రజిని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గురువారం ఆయన నివాసంలో రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ నాయకులు, ఆయన అభిమానులు ఘనంగా పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సందిల భాస్కర్ గౌడ్, బిడిద వీరేశం, రేగు సిద్ధులు, ఎర్ర గోకుల జస్వంత్, గుర్రం శ్రవణ్, కోయ బాల్రాజ్, పాండవుల బిక్షపతి, గజ్జల రాజు, ఎర్ర గోకుల రాజు, ఎర్రగుంట కిషన్, చింతల రాజు, మండల టీజేయు జర్నలిస్ట్ అధ్యక్షులు ఎండి యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ లో జీలుగు విత్తనాలు అందజేత

## – జిల్లాలోని అన్ని కోఆపరేటివ్ సొసైటీలలో లభ్యం

## – రైతులు సకాలంలో వినియోగించుకోవాలి



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 16(తీన్మార్ న్యూస్): సబ్సిడీ పైన జీలుగ విత్తనాలు అందజేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ నేడొక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము రైతులకు సబ్సిడీ పైన పచ్చి రొట్టెలు అందజేయుచున్నదని, తొలకరి వర్షాలు పడిన వెంటనే వరి వేసుకునే నెలలో రెండున్నర ఎకరాలకు 30 కిలోల చొప్పున ఎకరానికి 12 కిలోలు విత్తనాలు నేలలో వెదజల్లాలని, 25 నుండి 30 రోజులకు ఈ పంట పూతదశకు వస్తుందని, నాటు వేసుకునే ముందు ఈ పచ్చి రొట్ట పైరును భూమిలో కలియదునాలని, ఈ పచ్చి రొట్ట పైరు వేసుకోవడం వలన భూసారం బాగా పెరుగుతుందని, చవుడు నేలల్లో వేసినట్లయితే చౌడు తగ్గిపోతుందని, ఒక ఎకరానికి 10 టన్నుల పశువుల పెంట పోసినంత బలము భూమికి లభిస్తుందని తెలిపారు.



**విత్తనముల ధర**

1. జీలుగ –30 కిలోల సంచికి 2790/– రూపాయలు. దీనిలో సబ్సిడీ 1674 రైతు చెల్లించవలసింది 1116 /–
2. జనుము 40 కిలోల సంచి మొత్తం ధర 3620/– సబ్సిడీ 2172 రైతు చెల్లించవలసింది 1448
3. పిలిపిసరా 20 కిలోల సంచి ?2710/– సబ్సిడీ ?1626 రైతు చెల్లించవలసింది 1084 /–

ఈ విత్తనాలు జిల్లాలోని అన్ని కోఆపరేటివ్ సొసైటీలలో లభిస్తాయని, రైతులందరూ పచ్చిరొట్ట విత్తనములను తమ పొలాలలో వరి వేయు పొలంలో తప్పకుండా వేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.

# డిండి చెరువులో పడి గుర్తు తెలియని మహిళ మృతి



దేవరకొండ, మే 16(తీన్మార్ న్యూస్): డిండి చెరువులో పడి గుర్తు తెలియని మండలం మృతి చెందింది ఉదయం 08.00 గం.ల సమయంలో డిండి డ్యామ్ లో ఒక గుర్తు తెలియని ఆడ మహిళ మృతదేహం ఉన్నదని సమాచారం రాగా డిండి పంచాయతీ సెక్రటరీ గా పని చేస్తున్న గోరటి జంగయ్య వద్ద నుండి ఫిర్యాదు తీసుకొని మృతదేహాన్ని బయటకు తీసి విచారణ చేయగా ఆమె వయసు అందాజగ 50 సంవత్సరముల వరకు ఉండొచ్చు, మృతదేహం కుళ్లిన స్థితి లో ఉ ంది, ఎత్తు 5.4 “, వయసు. 50-55, మృతదేహం తెలుపు రంగు లో ఉంది, అలాగే కళ్ళు మూసుకొని నాలుక తెరవబడి ఉన్నది. మృతదేహం చీర ఎరుపు రంగులో ఉండి, జాకెట్ ఆకుపచ్చ రంగులో ఉంది, ఆమె ఒంటి మీద ఎటువంటి ఆభరణాలు లేవు, రెండు చేతులకు రెండు చొప్పున గొల్డ్ రంగు గాజులు కలవు అని డిండి ఎస్సై అన్నారు. కావున సమాచారం తెలిసిన వారు డిండి సర్కిల్ ఇన్స్పెక్టర్ 8712670155 , డిండి సబ్ ఇస్పెక్టర్ 8712670223 లకి వివరాలు తెలియజేయాలని కోరారు. మృతురాలి కి సంబందించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేరళలో విజృంభిస్తున్న హెపటైటిస్ ఎ వైరస్

**12మంది మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడి**

తిరువనంతపురం మే 16: కేరళలో లో హెపటైటిస్ ఎ వైరస్ విజృంభిస్తుంది. అత్యంత వేగంగా ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 12మంది మృతి చెందినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏడాది మొదటి నాలుగున్నర నెలల్లో రాష్ట్రంలో 1,977 కేసులు బయటపడ్డాయి.ఈ క్రమంలో అత్యధిక కేసులు నమోదైన కోజికోడ్, మలప్పురం, త్రిసూర్, ఎర్నాకులం జిల్లాలకు రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో వైరస్ కట్టడికి క్షేత్రస్థాయిలో పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారును ఆదేశించారు. వైరస్ ప్రభావిత ప్రాంతాల్లోని నీటి వనరులను క్లోరినేషన్ చేస్తామని, రెస్టారెంట్లకు ఉడికించిన నీటిని మాత్రమే సరఫరా చేయాలని చెప్పినట్లు ఆమె తెలిపారుహెపటైటిస్ ఎ వైరస్ కాలేయంపై ప్రభావం చూపుతుంది. ఇది కలుషితమైన ఆహారం, నీటి ద్వారా లేదా అంటువ్యాధి కలిగిన వ్యక్తితో ప్రత్యక్ష సంబంధం ద్వారా వ్యాపిస్తుంది. కాగా, ఈ సంవత్సరం రాష్ట్రంలో మరో 5,536 అనుమానిత కేసులు నమోదైనట్లు తెలుతోంది. మరో 15 మంది ఈ వైరస్ కారణంగా మరనించినట్లు అనుమానిస్తున్నారు.

# బకాయిలు చెల్లించాలని కాంట్రాక్టర్ల నిరసన

హైదరాబాద్: తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలంటే ప్రైవేట్ కాంట్రాక్టర్లు జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 64 లోని విజయ టెక్స్టైల్స్ యజమాని విజయ్ కుమార్ ఇంటి ముందు నిరసనకు దిగారు. కొత్తగూడా లోని విజయ సంస్థ కు చెందిన 9 అంతస్థుల భవనాన్ని ఆధునికరించే పనిని యూపీ బీహార్ తదితర రాష్ట్రాల కింద కాంట్రాక్టర్లు కాంట్రాక్ట్ తీసుకొని సుమారు 300 మంది కార్మికులతో పనులు పూర్తి చేసామని చెప్పారు. గత ఆరు నెలల నుంచి తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని పలుమార్లు విన్నవించినా రేపు మా పో అంటూ దాటవేస్తే వచ్చారని వాపోయారు. రెండు నెలల క్రితం సమస్త ఇచ్చిన చెక్కులు సైతం బౌన్స్ అయ్యాయని అన్నారు. 30కి పైగా కాంట్రాక్టర్ లు 300 మందికి పైగా కార్మికులు విధులు నిర్వహించిన డబ్బులు చెల్లించకపోవడంతో ఆర్థికంగా తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నామని అన్నారు. మానవతా దృక్పథంతో సంస్థ యాజమాన్యం తమకు రావాల్సిన డబ్బులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. యాజమాన్యం స్పందించకపోతే మరింత నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# హిందూ ప్రజల బాధలు పరిష్కరించని మోడీ

కమాన్ పూర్: భారతదేశంలో హిందూ ప్రజల బాధలు ప్రధానమంత్రి మోడీ పరిష్కరించలేదని ఉమ్మడి కమాన్ పూర్ మండలం రానాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త ఎరుకల రాజయ్య ఒక ప్రకటనలో ఆరోపించారు.హిందూ ప్రజల భవిష్యత్తు వారి బాధలే పరిష్కరించడం కోసం బిజెపి పార్టీ పుట్టిందని హిందువుల కోసమే నరేంద్ర మోడీ ముందుకు వస్తున్నాడని భారతదేశం అంతా గోబెల్ ప్రసారం సృష్టించి ప్రచారం చేసి పది సంవత్సరాలు భారతదేశంలో ప్రధానిగా కొనసాగాడు అని అన్నారు, నరేంద్ర మోడీ , పది సంవత్సరాల కాలంలో హిందూ రైతుల కోసం , హిందూ కార్మికుల కోసం , హిందూ విద్యార్థుల కోసం , హిందూ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం కోసం హిందూ కాంట్రాక్ట్ లేబర్ కార్మిక వర్గం కోసం , హిందూ మహిళల కోసం , హిందూ నిరుద్యోగుల కోసం ఒక్క పని కూడా చేయ లేదని ఆరోపించారు. నరేంద్ర మోడీకి , బిజెపికి మనసు ఒప్పలేదు ! ప్రజల అన్ని సమస్యలకు పరిష్కారం రామ జన్మభూమి కట్టడమే ఏకైక మార్గంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసి ఊరు ఊరూరా ఇంటింటికి బియ్యం పసుపుతో కలిపి ప్రజలకు పంపించడం జరిగింది. అయినా ప్రజలు మోడీని దేశవ్యాప్తంగా తిరస్కరించారు ! భారతదేశంలో కొత్త పరిశ్రమలు కట్టలేదు , లక్షలాది పాత పరిశ్రమలు మూసివేయడం జరిగింది , విదేశాలలో ఉన్న నల్ల డబ్బు తీసుకొచ్చి పేదలకు పంపిణీ చేస్తామని బడాయి కొట్టిన బిజెపి , పేదల ఖాతాలో డబ్బులు వేయడం చేతగాక అంబానీ ఆదాని పాత బకాయిలు లక్ష కోట్లు మాఫీ చేయడం జరిగింది , ఇది మోడీ హిందూ ధర్మం అని పేర్కొన్నారు

# మార్కెట్ ల నుండి వచ్చిన ధాన్యం త్వరగా అన్లోడ్ చేయాలి

**- రైతులను ఇబ్బంది పెట్టొద్దు**
**- మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసిన అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 16(తీన్మార్ న్యూస్): మార్కెట్ ల నుండి వచ్చిన ధాన్యం ను త్వరగా అన్లోడ్ చేయించాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో రైసు మిల్లుల ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లను సమీక్షిస్తూ మిల్లులకు ఇచ్చిన కెపాసిటీని పూర్తి చేయాలని, రైతుల నుండి కొనుగోళ్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల శ్రేయస్సు దృష్టిలో వుంచుకొని మిల్లులలో



స్పేస్ పెంచుకొని ధాన్యం లారీలను త్వరగా అన్ లోడ్ చేయించాలని, ఆ వెంటనే ఆన్ లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో 524 కోట్ల రూపాయల విలువ గల 2 లక్షల 39 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. సమావేశంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, మిల్లుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

***- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్***



తుర్కపల్లి, మే 16(తీన్మార్ న్యూస్): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో సామాన్య ప్రజలను విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మల్లన్న అని కొనియాడారు. తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేరుగా మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే పట్ట బద్రులైన విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే పట్ట బద్రులందరూ కలిసి తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# తూడి శ్రీనివాస్ రెడ్డి దంపతులకి పెళ్లి రోజు శుభాకాంక్షలు

**- అల్వాల్ కాంగ్రెస్ నాయకుడు సుదర్శన్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 16(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం, మంగంపల్లి గ్రామానికి చెందిన మన ప్రియతమ నాయకుడు ఎమేల్యే మేఘరెడ్డి సోదరుడు కాంగ్రెస్ సమన్వయ కర్త తూడి శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ రెడ్డి తెలియచేశారు.ఈ క్రమంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఆనందాలను ఆస్వాదిస్తూ, ఆప్యాయతలతో అల్లుకుపోతూ, అంతు లేని అనుభూతులతో, ఆదర్శంగా, అన్యోనంగా ఉంటున్న మీకు, మరో వసంతం నిండిన మీ దాంపత్య జీవితం, సుఖ సంతోషాలతో సాగాలి అనునిత్యం, మీ దంపతులు నిండు నూరేళ్ళు ఇలానే కలసిమెలసి సంతోషంగా ఉంటూ ఇలా ఎన్నో పెళ్లి రోజులు జరుపుకోవాలని కోరుకుంటూ 'సీతా రాములలాంటి (తూడి ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ పార్టనర్స్)తూడి సాహితి-శ్రీనివాస్ రెడ్డి జంటకు హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# నిద్ర మత్తులో అబ్కారీ శాఖ అధికారులు

ఆలేరు, మే 16(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణం లో గల్లీ కో బెల్ట్ షాప్ నడుస్తున్న మామూళ్ళ మత్తులో జోగుతున్న అబ్కారి అధికారుల కనుసన్నల్లో బెల్ట్ షాపుల్లో ఏదేచ్ఛగా మూడు బీర్లు ఆరు కోటర్లు గా అక్రమ వ్యాపారం సాగుతున్నది ఇంకా విచిత్రం ఏమిటంటే వైన్ షాపు లో స్థానిక బార్ లలో దొరకని బ్రాండ్ల మద్యం బెల్ట్ షాపుల్లో దొరుకుతున్నాయి. అదే స్థాయిలో కల్తీ మద్యం ఎరులై పారుతుంది అధికారుల మాయాజాలంమో వ్యాపారుల మోసమో కాని మద్యం ప్రియుల జేబులకు ఆరోగ్యాలకు చిల్లు పడుతుంది. ఒక బీర్ ఎమ్మార్పీ కన్నా 40 నుండి 50 రూపాయలు క్వాటార్ మద్యానికి 30 నుండి 40 రూపాయలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అబ్కారీ శాఖను ఆర్టీఐ చట్టం ద్వారా అడిగితె కేవలం నలుగురు ఆలేరు లో బెల్ట్ షాపులు యజమానులను గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మార్వో వద్ద బైండొవర్ చేశామని బెల్ట్ షాపులు ఆలేరు పట్టణం లో లేవని సమాధానం ఇస్తున్నారు. ఆలేరు పట్టణం లో ఏ వీధిలో చూసిన



మద్యం అమ్మే బెల్ట్ షాపులు దర్శనం ఇస్తున్నాయి. ఐన బెల్ట్ షాపుల పై చర్యలు శూన్యం ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకొని పేద ప్రజల జేబులకు ఆరోగ్యాలకు చిల్లులు పడకుండా అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

యాచారం, మే 16(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం రోజున తమ్మలోనిగూడ గ్రామం దగ్గరలోని నిరిచ్ మండ్ హోటల్ లో నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి, పాఠశాలలో జరిగిన చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాత అనుభవాలను నెమరు వేసుకొని సంతోషపడ్డారు. ఈ రోజు ఈ స్థితిలో ఉండడానికి ఆనాడు పాఠశాల వేసిన పునాదే కారణమని గుర్తు చేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఉ పాధ్యాయులు సత్తయ్య, యాదయ్య, మధుమోహన్, రాజు, అంజయ్య పూర్వ విద్యార్థులు మేకం ఐలేష్, పత్తి రాజు, శ్రీలత, మాధవి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు దూరంగా కోటి మంది

హైదరాబాద్, మే 16: తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల్లో భారీ సంఖ్యలో ఓటింగ్ శాతం నమోదు అయింది. ఎన్నికల సరళి పై పూర్తిస్థాయి కసరత్తు చేసిన ఎలక్షన్ కమిషన్ తుది ఓటింగ్ శాతాన్ని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్ సభ స్థానాలకుగాను 65.67% నమోదయింది అయితే 2019 లోక్ సభ ఎన్నికలతో పోలిస్తే మూడు శాతం అధికంగా నమోదు అయినట్లు ప్రకటించింది ఎలక్షన్ కమిషన్. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు కోట్ల 32 లక్షల 16 వేల మంది ఓటర్లు ఉంటే.. ఎన్నికల్లో రెండు కోట్ల 20 లక్షల 24 వేల మంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఓటింగ్ శాతమే 66.3 గా నమోదు అయిందని పేర్కొన్నారు.రెండు కోట్ల 20 లక్షల 24 వేల ఓటర్లలో రెండు కోట్ల 18 లక్షల 14 వేల మంది 35వేల పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, మిగిలిన రెండు లక్షల పదివేల మంది పోస్టల్ బ్యాలెట్ హోం వోటింగ్ ద్వారా వినియోగించుకున్నారని వివరించింది. ఈ రెండు లక్షల పదివేల మందిలో 1,89,000 మంది ఓటర్లు ప్రభుత్వ ఉద్యోగులు కాగా, 21,680 మంది వృద్ధులు హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల అధికారులు. అత్యధికంగా భువనగిరి పార్లమెంటు స్థానంలో 76.78 శాతం నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్ పార్లమెంటు పరిధిలో 48.48 నమోదు అయింది.

# కొత్తపల్లి మున్సిపల్ లో కుక్కల స్వైర విహారం

కరీంనగర్: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపల్ లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.... కొత్తపల్లి మున్సిపల్ పట్టణానికి చెందిన అజీజుద్దీన్ ఫైజాన్ కి చెందిన మేకలపై ఈరోజు ఉదయం దాడి చేసి చంపేసాయి....గతంలో ఇదే యువకుడికి చెందిన మేకలను కోళ్లను కూడా ఇదేవిధంగా దాడి చేసి చంపేసాయి... అయితే దీనిపై యువకుడు గతంలో కూడా పలుమార్లు ఫిర్యాదు చేశానని... కోళు మేకలు పెంపకం చేపడుతుంటే ఇలా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ దాడికి పాల్పడి చంపేస్తున్నాయని యువకుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... తాజాగా మరోసారి జరిగిన ఈ దాడి పరిణామం పరిణామంతో ఈరోజు ఉదయం కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు యువకుడు నిరసనకు దిగారు... ఇప్పటివరకు సుమారు 2 లక్షల రూపాయల విలువైన మేకలను తాను వీధికుక్కల దాడి లో కోల్పోయానని అధికారులను ప్రశ్నిస్తే నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారని అన్నారు.... దీనికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించగా ఆయన సైతం యువకుడిని అక్కడ నుంచి వెళ్లిపోవాలని కుక్కలు దాడి చేస్తే మాకేం సంబంధం అంటూ నిర్లక్ష్య వైఖరి చూపించడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుట అద్దం పడుతుంది... గతంలో కూడా ఇదే యువకుడు గతంలో జరిగిన దాడిపై జిల్లా కలెక్టర్ కలిసి వినతి పత్రం అందించారు అయినప్పటికీ కొత్తపల్లి మున్సిపల్ అధికారుల్లో మాత్రం ఎలాంటి చలనం లేకుండా పోయింది... అధికారులు నిర్లక్ష్యం మాట అటు ఉంచితే ఇటు పాలకులు మరింత నిర్లక్ష్యంగా తయారయ్యారని కనీసం వార్డుల్లో పరిస్థితులు ఇంత దుర్భరంగా ఉంటున్నాయో కూడా పట్టించుకోవడంలేదని కొత్తపల్లి పట్టణ ప్రజలు వాపోతున్నారు

# స్లొవేకియా ప్రధానిపై దాడి...

న్యూఢిల్లీ, మే 16: స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో పై బుధవారం గుర్తు తెలియన వ్యక్తులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గాయపడ్డ ప్రధాని రాబర్ట్ ఫికోను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు దేశాధ్యక్షుడు జుజానా కాపుటోవా తెలిపారు. హౌస్ ఆఫ్ కల్చర్ బయట జరిగిన అధికారిక కార్యక్రమంలో రాబర్ట్ ఫికో మాట్లాడుతుండగా ఈ దారుణ సంఘటన చోటు చేసుకుంది. దుండగుడు పలు రౌండ్లు కాల్పులు జరుపడంతో ప్రధాని కింద పడిపోయారని వార్తలొచ్చాయి. రాబర్ట్ ఫికోకు నాలుగు బుల్లెట్లు తగిలాయని ప్రభుత్వ అధికార చానెల్ తెలిపింది. అనుమానిత వ్యక్తిని ప్రత్యక్ష సాక్షులు పట్టుకున్నారు. ప్రధానిపై కాల్పులు జరుపడంతో ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు అనుమానితుడ్ని అరెస్ట్ చేశారు

# మేకప్ మ్యాన్ డెత్ మిస్టరీ

హైదరాబాద్, మే 16: హైదరాబాద్ కార్మికనగర్‌లో జరిగిన మర్డర్ కేసులో పురోగతి సాధించారు పోలీసులు. హత్యకు గురైన యువకుడిని టీవీ సీరియల్ మేకప్‌మెన్ తరుణ్‌తేజ్ అలియాస్ చుక్కా చెన్నయ్యగా గుర్తించారు. తరుణ్‌తేజ్ సొంతూరు మహబూబ్‌నగర్ వనపర్తిగా తేల్చారు పోలీసులు.శ్రీరాంనగర్‌లోని నిమ్స్‌మే మైదానంలో తరుణ్‌తేజ్‌ను అత్యంత దారుణంగా హత్యచేశారు దుండగులు. మృతదేహం గోడకు ఆనుకొని ఉ ండటంతో క్లూస్‌టీమ్, డాగ్‌స్క్వాడ్‌తో ఆధారాలు సేకరిం చారు పోలీసులు. మారణాయుధాలతో దాడి చేస్తుండగా పరిగెత్తు కుంటూ వెళ్లి గోడ దగ్గర కుప్పకూలి ఉంటాడని అంచనాకి వచ్చారు. తరుణ్‌తేజ్‌తోపాటు నిమ్స్‌మే మైదానంలోకి ఎవరెవరు వచ్చారు? ఎలా వచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. కార్మికనగర్, శ్రీరాంనగర్ పరిధిలోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అయితే బ్రతుకు తెరువు కోసం సినిమా ఇండస్ట్రీలో గత కొన్ని ఏళ్లుగా తరుణ్ మేకప్ మెన్ గా పని చేస్తున్నాడు. ఇతనిని ఎందుకు చంపాల్సి వచ్చింది అనే అంశంపై కూడా దర్యాప్తు చేపట్టారు పోలీసులు. గతంలో చేసిన సీరియల్స్, ఎవరెవరితో ఎలా ఉంటేవాడు, ఇతనికి సినిమా ఇండస్ట్రీలో ఎవరైనా శత్రువులు ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు చేపట్టారు.

# రైతులను ఆదుకోవాలి

ఆర్డీవోకి వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నేతలు

భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేతలు ఆర్డీఓ కు వినతిపత్రం అందజేసారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులు పండించిన ధాన్యం పై 500 రూపాయల బోనస్, కొనుగోలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎలక్షన్ మీద పెట్టిన దృష్టి రైతుల ధాన్యం మీద కొనుగోలు చేయడం లేదని అకాల వర్షాలతో రాత్రి పగలు అనకుండా కష్టపడి పండించిన పంట వర్షానికి తరిసి ముద్దయి పోతుంది. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి వరి ధాన్యాలు కొనుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీన భారీ ఎత్తున ధర్మాలు రాస్తారు అని అన్నారు

# రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం

## రాష్ట్రంలో పంట విస్తీర్ణం, దిగుబడి గణనీయంగా తగ్గింది
## ఉద్యానవనాలు, పశుసంపద, పాడిపరిశ్రమ, కోళ్లపరిశ్రమ అదోగతి పాలైంది
## రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుగుతారనే విషయాన్ని స్పష్టం చేయాలి
## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ డిమాండ్

హైదరాబ్నాద్ మే 16: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సంబంధించిన అనేక విషయాల్లో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. రైతుల కడగండ్లను పట్టించుకునే స్థితిలో లేరు. ఎన్నికల కంటే ముందు రైతులను తన మాటలతో మభ్యపెట్టి, విజయం సాధించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసింది. రాష్ట్రంలో పంట విస్తీర్ణం, దిగుబడి గణనీయంగా తగ్గింది. వ్యవసాయానికి కరెంటు కోతలు పెరిగాయి. కాల్వలకు నీళ్లు అందని పరిస్థితి నెలకొంది. అనావృష్టితో, అకాల వర్షాలతో పంటనష్టం జరిగితే ప్రభుత్వం మొక్కుబడిగా పరిహారం చెల్లిస్తామని ప్రకటించి.. రెండుసార్లు రైతులను మోసం చేసింది. వరి కోతలు కోసి ధాన్యం కుప్పలుగా పేరుకుపోతే.. కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతోందని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడ్డారు. మరోవైపు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎదురుచూస్తుంటే.. ఇంకా రాష్ట్రంలోని చాలా మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనేలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ వచ్చి కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పారు. ఆ హామీ అమలుకు నోచుకోలేదు. లక్ష రూపాయల మేరకు రైతు రుణమాఫీ చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు తాత్సారం చేసింది. ఇప్పటికీ ఆ రుణమాఫీ కాక అనేక మంది రైతుల పాసుపుస్తకాలు తనఖాపై బ్యాంకుల్లో ఉన్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఓట్లు దండుకునేందుకు హామీల మీద హామీలు ఇచ్చింది. రూ. 2 లక్షలు మాఫీ చేస్తామని గొప్పలు చెప్పారు. మాఫీ చేయనేలేదు. రైతుబంధు విషయంలోనూ జాప్యం చేస్తూనే ఉన్నారు.రైతు కార్పొరేషన్ అంటూ మళ్లీ కొత్తగా మాటలు చెబుతున్నారు. ఒకవైపు ఎఫ్ఆర్ బీఎం పరిమితి దాటింది. ఇప్పుడు కార్పొరేషన్ కు రుణం దక్కాలంటే బడ్జెటేతర రుణం కావాలి. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుగుతారనే విషయాన్ని స్పష్టం చేయకుండా.. తాత్సారం చేస్తూ రైతులను శాశ్వతంగా రుణగ్రస్తులుగా చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం రైతు సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మరోవైపు సబ్సిడీ విత్తనాలు, డ్రిప్, స్ప్రింకర్లు ఇవ్వకుండా గాలికొదిలేసింది. పంటనష్టపరిహారం ఇవ్వకుండా రైతులను తిప్పల పెడుతోంది ఫసల్ బీమాను అమలు చేస్తామని చెప్పినప్పటికీ.. ప్రభుత్వపరంగా పంట విస్తీర్ణానికి రాష్ట్ర వాటా కట్టడానికి ముందుకు రాలేదు. కేవలం పేరుకు మాత్రమే ఫసల్ బీమాను అమలు చేస్తామని చెప్పిందని,మరోవైపు ఉద్యానవనాలు, పశుసంపద, పాడిపరిశ్రమ, కోళ్లపరిశ్రమ అదోగతి పాలైంది. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభం వైపు నెట్టబడుతుతోంది. రాష్ట్రంలో దివాళా తీసిన ఖజానాతో ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంటే కొత్త కార్పొరేషన్ ఏర్పాటు అంటూ మాటలు చెబుతున్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరిగతిన సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారూ. రైతు సంఘాల ప్రతినిధులు, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై చర్చించి, పరిష్కరించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును రోజురోజుకు నీరుగార్చుతోంది. ఉచిత విద్యుత్ ను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, అఖిలపక్ష సమావేశంతో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో యుద్ధ ప్రాతిపదికన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారూ.పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రస్తావించిన అంశాలను లోతుగా పరిశీలిస్తే రెండు పార్టీల మధ్య రాజకీయ బంధం, అనుబంధం, సంబంధం చాలా ప్రగాఢంగా ఉందనేది అర్థమైంది. అభ్యర్థుల ఎంపికలో కనపడింది.. ఎన్నికల ప్రచారంలో బలపడింది. ఓటింగ్ సరళిని చూస్తే అదే విషయం బయటపడింది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిజెపిని నిరోధించేందుకు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కాపాడారు. నేడు మళ్లీ బిజెపిని నిరోధించేందుకు, గెలుపును అడ్డుకునేందుకు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను కాపాడే ప్రయత్నం ప్రచారం వ్యవహారంలో, అభ్యర్థుల ఎంపికలో బట్టబయలైంది. వారు ఎన్నిరకాలుగా కుట్రలు పన్నినా, కపట నాటకాలు ఆడినా రాష్ట్రంలో బిజెపి గెలుపును ఆపలేరని హెచ్చరిస్తున్నాం. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని భావిస్తున్నట్లు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు.

# 16కు చేరిన ముంబై హోర్డింగ్ మృతుల సంఖ్య

ముంబై , మే 16: ముంబయిలోని ఘాట్ కోపర్ వద్ద సోమవారం సాయంత్రం హోర్డింగ్ కూలిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. సోమవారం పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు, ఈదురుగాలులతో బీభత్సం సృష్టించగా.. సుమారు 250 టన్నుల బరువున్న హోర్డింగ్ ఓ పెట్రోల్ పంపుపై కుప్పకూలింది. ఈ ఘటనలో దాదాపు 100 మంది చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు శిథిలాల నుంచి బాధితులను రక్షించారు. ఈ ప్రమాదంలో 41 మంది తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం రాత్రి ఓ కారులో 2 మృతదేహాలను గుర్తించారు. శిథిలాలను తొలిగిస్తోన్న క్రమంలో కారులో మృతదేహాలను సహాయక బృందాలు గుర్తించాయి. మృతులు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏఅ) విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా (60), ఆయన భార్యగా పోలీసులు గుర్తించారు. వీరు రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. అనంతరం వీరు నగరాన్ని వీడి జబల్ పుర్ కు మారారు. పని పూర్తి చేసుకుని జబల్ పూర్ వెళ్తుండగా.. పెట్రోల్ నింపుకొని బంక్ వద్ద కారు ఆపిన సమయంలోనే హోర్డింగ్ కూలి ప్రాణాలు కోల్పోయారు. రెండు రోజులుగా తల్లిదండ్రులు ఫోన్ ఎత్తకపోవడంతో వారి కుమారుడు ఆందోళనతో ఇక్కడ బంధువులను అప్రమత్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. విచారించగా వారి మరణ వార్త తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అటు, ఈ ప్రమాదానికి సంబంధించి సహాయక చర్యలు పూర్తైనట్లు అధికారులు వెల్లడించారు.ఇప్పటికే, ఈ కేసుకు సంబంధించి ఓ యాడ్ ఏజెన్సీ భవేశ్ బిండేపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం కూడా ఈ ఘటనకు కారణమనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. 40చీ40 ఉండాల్సిన ఇనుప హోర్డింగ్ ను 120చీ120 సైజులో చేయించారు. ఇది లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ ఎక్కే సైజ్ అని ఓ మీడియా కథనం వెల్లడించింది. ప్రమాదానికి గురైన ఈ హోర్డింగ్ కు అనుమతులే లేవని అధికారులు చెబుతున్నారు. దీన్ని ఏర్పాటు చేసేందుకు కొన్ని చెట్లు కూడా నరికినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి బీఎంసీ 14 నెలల క్రితమే నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. భవేష్ బిండే హోర్డింగ్స్, బ్యానర్లు ఏర్పాటు చేసేందుకు రైల్వేలు, ముంబయి కార్పొరేషన్ నుంచి పలు కాంట్రాక్టులు సంపాదించినట్లు సమాచారం.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిండే సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నగరంలోని అన్ని హోర్డింగ్స్ తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రమాదంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆయన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ సహా ముప్పు పొంచి ఉన్న వాటన్నింటినీ తొలగించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# జీవన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం

### ఆరు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం సిగ్గచేటు
### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్

జగిత్యాల : రాష్ట్రంలో కాంగ్రెస్ కు వచ్చిన ఆదరణ చూడలేక మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి ఓట్లు వేయించిందని కాంగ్రెస్ నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని, ఆడరాక పందిరి కురచ అన్న చందంగా ఉన్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మద్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.బుధవారం జిల్లాలోని పెగడపల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅయిదు నెలల పాలనలో ఆరు గ్యారంటీల విషయంలో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ప్రజలను నమ్మించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేసిందని ప్రజలు ఎవరు దానిని నమ్మలేదని నరేంద్ర మోడీ పరిపాలన విషయంలో రాజ్యాంగానికి లోబడి పని చేస్తారనే విషయం ప్రజల లోపల బలంగా నాటుకుపోయిందని అన్నారు. ప్రతి ఇంట్లో పదేళ్ల వయసు పిల్లలు కూడా మోడీ తాతయ్యకే ఓటయ్యాలని మారాం చేసి కుటుంబ సభ్యులను ఒప్పించి మరి ఓటేయించారని అన్నారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ రాజకీయ లబ్ధికోసం మత విద్వేషాలు రెచ్చగొట్టలేదని 370 ఆర్టికల్, ట్రిపుల్ తలాక్ రద్దు, రామ మందిరం నిర్మాణం విషయంలో ముస్లిం వర్గం మెప్పు కోసం హిందూ సమాజాన్ని రెచ్చగొట్టిన వ్యక్తి జీవన్ రెడ్డి అని అన్నారు. 80 శాతం ఉన్న హిందువులను, సనాతన ధర్మాన్ని,రామున్ని రాముని ఆస్తిత్వాన్ని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రశ్నించడం వల్లనే హిందువులు సంఘటన శక్తిని చాటారన్న విషయం కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాలని అన్నారు. రాముడు ఉంటే గుండెల్లో ఉండాలి కానీ గోడల మీద కాదు అన్న జీవన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రజలు నిజం చేశారని అందుకే గుండెల్లో ఉన్న భక్తిని చాటుకోవడానికి ప్రజలు బీజేపీకి ఓటేశారనే విషయం కాంగ్రెస్ పార్టీ గుర్తేరగాలని అన్నారు.గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పలు ఎన్నికల్లో పని చేశాయని గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరారని ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని అందుకే కాంగ్రెస్,బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు బలంగా విశ్వశించారని అందుకే బీజేపీకి ఓటేశారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పల్లె మోహన్ రెడ్డి, పెంట నరేందర్, మండల నాయకులు వరద రాము, మూడపెల్లి తిరుపతి, కాశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు....

# ప్లాస్టిక్ నిషేధంపై స్థానిక సత్రాల వారితో సమావేశం

శ్రీశైలం: శ్రీశైల దేవస్థానంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీశైలక్షేత్రపరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం దేవస్థానం అటవీశాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇందులో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ డి. పెద్దిరాజు స్థానిక సత్రాల వారితో ప్లాస్టిక్ నిషేధంపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సత్రాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు సత్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కార్యనిర్వహణాధికారి ప్లాస్టిక్ నిషేధం అమలుకు స్థానిక సత్రాల వారు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ విషయమై సత్రాలలో వసతి పొందే భక్తులకు సత్రయాజమాన్యాలు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా సత్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి కూడా ఈ విషయమై పూర్తి అవగాహనను కల్పించాలన్నారు. అన్ని సత్రాల వారు కూడా విడివిడిగా రెండు చెత్త కుండీలను ఏర్పాటు చేసుకుని తడిచెత్తను. పొడిచెత్తను వేరువేరుగా ఆయా చెత్తకుండీలలో వేయాలన్నారు. దేవస్థానం పారిశుధ్య సిబ్బంది వీటిని సేకరించి డంప్ యార్డుకు తరలించడం జరుగుతుందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థాన పరిధిలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, ప్లాస్టిక్ ఫోర్కులు, ప్లాస్టిక్ కప్పులు మొదలైన వాటిని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళ స్థానంలో మట్టి లేదా స్టీలు లేదా రాగి సీసాలను వినియోగించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ క్యారీబ్యాగులకు బదులుగా కాగితం, జనపనార, గుడ్డసంచులను వాడాలన్నారు. ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో అరటిఆకులు, విస్తరాకులు, వక్కచెట్ల బెరడుతో చేసిన ప్లేట్లు మొదలైనవాటిని వినియోగించవచ్చునన్నారు. భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం పలుచోట్ల మొత్తం 30కి పైగా ఉచిత వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటికే ఈ విషయమై దేవస్థాన ప్రసార వ్యవస్థ ద్వారా మరియు క్షేత్రపరిధిలో వివిధ చోట్ల ఏర్పాటు చేసిన బోర్డుల ద్వారా స్థానికులలోనూ, భక్తులలోనూ అవగాహన కల్పించడం జరిగింద న్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ఎంతో వివరంగా తెలియజేశారు. పర్యావరణాన్ని తీవ్రంగా కలుషితం చేసే వాటిలో ప్లాస్టిక్ వినియోగం ఒకటని అన్నారు. ప్లాస్టిక్ నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పళ్ళాలు మొదలైన వాటిని వాడి విచ్చలవిడిగా పడివేయడం వల్ల అవి నేల కాలుష్యానికి, నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయన్నారు. భూమిలో కలిసిపోని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూగర్భజలాలపై కూడా తీవ్ర ప్రభవాన్ని చూపిస్తాయన్నారు. మిగిలిపోయిన ఆహారం లేదా ఇతర వ్యర్థ పదర్థాలతో కలిసిపోయిన ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వలన అవి జబ్బుల బారిన పడుతాయన్నారు. ఒక్కొక్కసారి అకాల మరణాన్ని కూడా పొందుతాయన్నారు. వినియోగించిన ప్లాస్టిక్ వస్తువులను సరిగ్గా పారవేయకపోవడం వలన అది మురుగునీటి వ్యవస్థలో పడి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతాయన్నారు. దాంతో అపరిశుభ్రవాతావరణం ఏర్పడి రోగకారకమైన సూక్ష్మక్రీములు ప్రబలుతాయన్నారు. ప్లాస్టిక్ పునర్వినియోగసమయంలో ఉత్పత్తి అయ్యే విషపూరిత ఆవిరి తీవ్రమైన కాలుష్యాన్ని కలిగిస్తుందన్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణకు మరియు వన్యప్రాణుల సంరక్షణకుగాను దేవస్థాన పరిధిలో ప్లాస్టికును పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ విషయమై దేవస్థానం- అటవీశాఖ మధ్య పలుసమావేశాలు కూడా జరిగాయన్నారు. గత సంవత్సరం నవంబరు మాసములోనే దేవస్థానం పరిపాలనా భవనములో ప్లాస్టిక్ వాడక నిషేధంపై స్థానిక వ్యాపారులకు, హోటళ్ళ నిర్వాహకులకు అవగాహన సమావేశం నిర్వహించిందన్నారు. ఈ సమావేశంలో విషయ నిపుణులు ప్లాస్టిక్ వాడకంపై అనర్థాలు, ప్లాస్టిక్ స్థానంలో వినియోగించాల్సిన ప్రత్యామ్నాయాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సమావేశంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, పారిశుధ్య మరియు రెవెన్యూ సహాయ కార్యనిర్వహణా ధికారి బి. మల్లికార్జునరెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, భద్రతా విభాగపు పర్యవేక్షకులు అయ్యన్న, రెవెన్యూ విభాగపు పర్యవేక్షకులు శివప్రసాద్, సహాయ ప్రజాసంబంధాల అధికారి శివారెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరి అంచనాల్లో వారే...

కరీంనగర్: ఉత్కంఠ భరితంగా సాగిన కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థులు పోలింగ్ సరళిపై దృష్టి పెట్టారు. గత ఎన్నికల లాగానే ఇప్పుడు కూడ 72 శాతం వరకు పోలింగ్ నమోదు అయ్యింది. స్థిరంగా ఉన్న పోలింగ్ పైనా , గెలుపోటముల పైనా లోతుగా అధ్యయనం చేస్తున్నారు. పోలింగ్ సరళి తమ విజయానికి దోహదం చేస్తుందని మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ధీమాని వ్యక్తం చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 72 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. గత ఎన్నికలలో కూడా ఇంచుమించుగా ఇదే పోలింగ్ శాతం నమోదు అయ్యింది. బిజేపి నుండి బండిసంజయ్, కాంగ్రెస్ నుండి వెలిచాల రాజేందర్ రావు, బిఅర్ఎస్ నుండి వినోద్ కుమార్ బరిలో ఉన్నారు. ఈ ముగ్గురు కూడా గెలుపుపై ధీమాని వ్యక్తం చేస్తున్నారు. ఈసారి గ్రామీణ ఓటర్లతో పాటు పట్టణ ఓటర్లు అసక్తిగా తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. కౌంటింగ్?కి మరో ఇరవై రోజుల సమయం ఉన్న నేఫథ్యంలో మరింత లోతుగా విశ్లేషణ చేపడుతున్నారు.బీజేపీ అభ్యర్థి బండిసంజయ్ కేంద్ర ప్రభుత్వం పథకాలు, మోడి మానియా ,తాను చేసిన అభివృద్ధి విజయానికి దోహదపడుతాయని భావిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు బీజేపి అనుకూలంగా ఓటు వేశారని అ పార్టీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేబట్టిన సంక్షేమ పథకాలు, అరుగ్యారంటీలు తమని ఆదరించాయని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతంలో ఓటింగ్ పెరగడంతో తమకే అనుకూలంగా ఉందని ధీమాతో ఉన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యకర్తలు, నేతలతో మాట్లాడి ఇన్ పుట్ తెచ్చుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు, తమకు అనుకూలంగా ఉందని బిఅర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ముఖ్యంగా రైతులు, కార్మికులు తమ పార్టీకే ఓటు వేశారని బిఅర్ఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ మూడు పార్టీలు పోలింగ్, బూత్?ల వారిగా నమోదు అయిన ఓట్లు, తమకి వచ్చిన ఓట్లపై అరా తీస్తున్నారు. అసెంబ్లీల వారిగా నమోదు అయిన పోలింగ్ శాతం అనుకూల, ప్రతికూల అంశాలపై కుడా చర్చిస్తున్నారు. అంతే కాకుండా అయా పార్టీల అధిష్టానం కూడా కరీంనగర్ పార్లమెంటుపై దృష్టి సారించి పోలింగ్ సరళిని తెలుసుకోవడంలో నిమగ్నం అయ్యింది. ఎన్ని అంచనాలు వేసినప్పటికి జూన్ నాలుగున అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

# భాగ్యనగరంలో భారీ వర్షం

హైదరాబాద్, మే 16: భాగ్యనగరంలో ఒక్కసారిగా వాతావరణ మారిపోయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కారు మబ్బులు కమ్మి ఈదురుగాలులతో భారీ వర్షం కురుస్తోంది. కర్మన్ ఘాట్, చంపాపేట్, ఎల్బీనగర్, నాగోల్ లో వర్షం కురుస్తోంది. అటు దిల్ సుఖ్ నగర్, చైతన్యపురి,సైదాబాద్, సంతోష్ నగర్, మలక్ పేట్ పరిసర ప్రాంతాల్లోనూ వాన పడుతోంది. అలాగే, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, మణికొండ, షేక్ పేట్, గచ్చిబౌలి, కూకట్పల్లి, నిజాంపేట్, హైదర్ నగర్, కుత్బుల్లాపూర్, చింతల్, షాపూర్ నగర్, గాజులరామారాం, సూరారం, బాచుపల్లి నిజాంపేట తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఈ క్రమంలో నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ హెచ్చరించింది.నగరంలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోన్న నేపథ్యంలో క్రికెట్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. గురువారం నాటి ఉప్పల్ మ్యాచ్ కు వాన గండం పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. ఉప్పల్ లోనూ మబ్బులు కమ్మేయడంతో మ్యాచ్ కు వరుణుడు ఆటంకం కలిగించే సూచనలు కనిపిస్తున్నాయి. కాగా, గురువారం రాత్రి 7 గంటలకు ఉప్పల్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, హైదరాబాద్ మధ్య మ్యాచ్ జరగనుంది. అయితే, మ్యాచ్ రద్దైనా హైదరాబాద్ కు పెద్ద నష్టం ఏమీ ఉండదు. కాగా, గుజరాత్ టైటాన్స్ ఇప్పటికే ఎలిమినేట్ అయ్యింది. కాగా, ఉప్పల్ లో మ్యాచ్ ప్రత్యక్షంగా వీక్షించేందుకు టికెట్ బుక్ చేసుకున్న అభిమానులు నిరాశ చెందుతున్నారు. భారీ వర్ష సూచన నిన్న పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాలలో ఏర్పడిన ఆవర్తనం ఈరోజు తూర్పు విదర్భ దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ. ఎత్తులో కేంద్రీకృతమై ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు ప్రధానంగా దక్షిణ మరియు ఆగ్నేయ దిశల నుంచి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో తేలికపాటి నుండి మోస్తారు అక్కడ అక్కడ, రేపు కొన్ని చోట్ల మరియు ఎల్లుండి అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది. ఎల్లుండి రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 - 40 కి. మీ., రేపు ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 - 50 కి. మీ., వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడ అక్కడ కురిసే అవకాశం వుంది.మే 16న ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు కూడిన వర్షాలు తెలంగాణలో కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, వరంగల్, హన్మకొండ, జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో గాలులు (30-40 కి.మీ.) తేలికపాటి నుంచి మోస్తరు వర్షంతో పాటు వీచే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 37 డిగ్రీలు, 26 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల ఈదురు గాలులు ఆగ్నేయ దిశలో వీచే అవకాశం ఉంది. గాలి వేగం గంటకు 6 - 10 కిలో మీటర్ల నుంచి వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 37.2 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.4 డిగ్రీలుగా నమోదైంది. 60 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ఆగ్నేయ అరేబియా సముద్రం, దానిని ఆనుకొని ఉన్న కేరళ నుంచి మరఠ్వాడా వరకూ ఉన్న ద్రోణి ఇప్పుడు దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది.నైరుతి రుతుపవనాలు మే 19 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో దక్షిణ లేదా నైరుతి గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.ఉత్తర కోస్తాలో ఉరుములతో కూడిన మెరుపులు, ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు కొన్ని చోట్ల 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. రాయలసీమలోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఈదురుగాలులు కొన్ని చోట్ల 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో కూడా వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# 17న జేఈఈ అడ్వాన్స్ హాల్ టిక్కెట్లు

న్యూఢిల్లీ: జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్ష అడ్మిట్ కార్డులు మే17వ తేదీన విడుదల చేయనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ప్రకటించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 26వ తేదీన ఈ పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నారు. ఉదయం షిఫ్ట్‌లో పేపర్-1 పరీక్ష ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం షిఫ్ట్‌లో పేపర్-2 పరీక్ష 2.30 నుంచి 5.30 గంటల వరకు జరగనుంది. మొత్తం రెండు సెషన్లలో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరుగుతుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో వచ్చిన ర్యాంకుల ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మకమైన 23 ఐఐటీల్లో, ఇతర ప్రఖ్యాత సంస్థల్లో బీటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారు.కాగా ఈ ఏడాది రెండు విడతల్లో నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్షలో అర్హత సాధించిన మొదటి 2.5 లక్షల మందిని మాత్రమే జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అనుమతిస్తారు. పరీక్ష అనంతరం ప్రిలిమినరీ ఆన్సర్ కీ జూన్ 2న వెల్లడిస్తారు. కీపై అభ్యంతరాల నమోదు జూన్ 2 నుంచి జూన్ 3 వరకు స్వీకరిస్తారు. ఫైనల్ ఆన్సర్ కీతోపాటు జేఈఈ ఆడ్వాన్స్ తుది ఫలితాలను జూన్ 9వ తేదీన విడుదల అవుతాయి.జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కూడా ఉత్తీర్ణులైన వారు ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హత సాధిస్తారు. ఆర్కిటెక్చర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఏఏటీ-2024) రిజిస్ట్రేషన్ ప్రక్రియ జూన్ 9వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఏఏటీ-2024 పరీక్ష జూన్ 12వ తేదీ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది. ఐఐటీల్లోని బీఆర్క్ కోర్సుల్లో చేరేందుకు ఈ పరీక్షలో ర్యాంకులు సాధించవల్సి ఉంటుంది. ఏఏటీ ఫలితాలు జూన్ 15న వెల్లడిస్తారు. జూన్ 10 సాయంత్రం 5 గంటల నుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది.

# వైన్ షాపు లో గలాట యువకుడు మృతి

హైదరాబాద్, మే 16: బీరు అడిగినందుకు ఓ యువకుడిని చావగొట్టారు వైన్స్ షాపు నిర్వాహకులు. ఈ దాడిలో యువకుడు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకెళ్తే.. మూసాపేటలోని అడ్డాకుల మండలంలోని బలీద్‌పల్లి గ్రామానికి చెందిన ముష్టి శ్రీ కాంత్ (26) గత నెల 26న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం శివారులోని బండమీదిపల్లిలో ఉన్న సాయి మల్లికార్జున వైన్స్ వద్దకు వెళ్లాడు. బీర్ కావాలని షాప్ నిర్వాహకులను అడిగాడు. అయితే వైన్స్ నిర్వాహకులు ఎంతకూ బీరు ఇవ్వకపోగా.. శ్రీకాంత్‌ను పట్టించుకోకుండా మాట్లాడుకోసాగారు. దీంతో విసిగెత్తిపోయిన శ్రీకాంత్ తనకు త్వరగా బీర్లు ఇవ్వాలని కోరాడు. అలా అడగడమే పాపమైపోయింది. దీంతో షాకు నిర్వాహకులు దురుసుగా సమాధానం ఇవ్వడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగింది. రెచ్చిపోయిన వైన్స్ షాప్ నిర్వాహకులు.. మరో పది మందిని తీసుకొచ్చి శ్రీకాంత్‌ను బలవంతంగా షాపులోకి ఈడ్చుకెళ్లారు. ఆ తర్వాత పిడిగుద్దులతో విచక్షణారహితంగా చావగొట్టారు. దీంతో తీవ్రంగా గాయాలపాలైన శ్రీకాంత్‌ను బంధువులు, స్నేహితులు వచ్చి స్వగ్రామానికి తీసుకెళ్లారు.కాసేపటికే కడుపులో నొప్పి రావడంతో శ్రీకాంత్‌ను కొత్తకోటలోని ఓ ఆసుపత్రికి తరలించారు. శ్రీకాంత్‌పై దాడి గురించి అదే రోజు మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని బాధితుడి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో శ్రీ కాంత్ పరిస్థితి విషమంగా మారడంతో వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్‌లోని ఎస్వీఎస్‌కు తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి కాలేయం, కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పారు.

దీంతో బాధిత కుటుంబసభ్యులు శ్రీకాంత్‌ను హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ శ్రీకాంత్ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.తమ బిడ్డను పొట్టన బెట్టుకున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో బంధువులు ఆస్పత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉధృతంగా మారడంతో మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. దాడి చేసిన ప్రతి ఒక్కరిపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

# మూడు రోజులు...వానలే.. వానలు

హైదరాబాద్, మే 16: తెలంగాణలో వాతావరణం క్రమేపీ చల్లబడుతోంది. ఎండల తీవ్రత తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు.. ప్రస్తుతం 40 డిగ్రీలకు పడిపోయింది. దీనికి కారణంగా ఉపరితల ఆవర్తనమే అని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని.. దీని కారణంగా రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్నారు. గురువారం..రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవాళ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శుక్రవారం.. ఉరుములు, మెరుపులు, 40-50 కిమీ వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. అలాగే ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శనివారం.. ఉరుములు, మెరుపులు, 30-40 కిమీ వేగంతో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచార హోరు....

వరంగల్: వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో 52 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం ముగియడంతో 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 2021లో ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 2027 వరకు ఉంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఆరు నెలల్లోగా ఉప ఎన్నిక నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. దీంతో ఈ స్థానానికి ఎన్నికల సంఘం ఉప ఎన్నికను నిర్వహిస్తోంది. ఈ పట్టభద్రుల నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ ఖమ్మం -నల్లగొండ జిల్లాల్లో విస్తరించి ఉంది. 12 జిల్లాల్లో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉన్నారు. వీరిలో 2,87,007 మంది పురుషులు కాగా, 1,74,794 మంది మహిళలు, ఇతరులు ఉన్నారు. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నల్గొండ జిల్లా కలెక్టర్ హరి చందన వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి నిన్నటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. మొత్తం 63 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా, 11 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ పోటీ చేస్తున్నారు. 2021 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. ఈసారి ఆయన కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి పోటీ చేస్తున్నారు. బిజెపిలో చాలా కాలం పని చేసిన రాకేష్ రెడ్డి.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లో చేరారు. రాకేష్ రెడ్డిని బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. బిజెపి అభ్యర్థిగా ప్రేమేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. 2021 ఎన్నికల్లో కూడా బిజెపి తరఫున ప్రేమేందర్ రెడ్డి పోటీ చేశారు. తిరిగి రెండోసారి పోటీపడుతున్న ప్రేమేందర్ రెడ్డి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వరంగల్ -ఖమ్మం -నల్లగొండ పట్టబదుల స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోలింగ్ ఈనెల 27వ తేదీనజరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. 12 జిల్లాల పరిధిలో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఈ ఎన్నికలో 4.63 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. జూన్ 5న ఓట్ల లెక్కింపు ఉంటుందని, కౌంటింగ్ ప్రక్రియ రెండు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# అగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు ప్రారంభం

ఖమ్మం: ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండల కేంద్రంలో సీతారాం ప్రాజెక్టు కాలువ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు. రైతులకు పంటలు పండించుకోవడానికి నీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని ఆగస్టు నెల 15 నాటికి ప్రాజెక్టు ప్రారంభించి లింక్ కెనాల్ ద్వారా నీళ్లు అందిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఏన్కూర్ మండలంలో కొనసాగుతున్న సీతారామ మెయిన్ కెనాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నాలుగు పంప్ హౌస్ లు తో పాటు మేజర్ పనులని పూర్తయినయని సీతారామ ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ కు నీరు తరలించి సాగర్ నుంచి వైరా ప్రాజెక్టుతరలింఇస్తామన్నారు. తద్వారా ప్రాజెక్టు కింద ఉన్నటువంటి ఆయకట్టు భూములకు ఈ సంవత్సరం నుంచే నీరు అందిస్తామని అన్నారు. మనకు కృష్ణా జలాలు రాకపోయినా గోదావరి జలాల ద్వారా కృష్ణ ఆయకట్టు క్రింద పంటలకు పండించుకోవడం పాటు వైరా ప్రాజెక్టు ద్వారా త్రాగునీరుతోపాటు ప్రాజెక్ట్ కింద ఉన్న సాగు భూములకు నీరు అందిస్తామన్నారు. అలాగే మధిర, సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని భూములకు లంకా సాగర్ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామని, ముఖ్యమంత్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చినప్పుడు ఈ ప్రాజెక్టు గురించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నేను ముఖ్యమంత్రి చెప్పమన్నారు. దానికి స్పందించి త్వరగా పూర్తి చేయాలని సీఎం చెప్పారని వారి సూచనలు మేరకు పనులు మొదలు పెట్టామని అన్నారు. కొంత ఇబ్బంది జరిగిన వారికి నేను ఎమ్మెల్యే కలిసి న్యాయం చేయడం జరిగిందని అన్నారు

# ఆకాల వర్షం... ఆపార నష్టం

అదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ లో గత రెండు రోజులుగా వీచిన గాలి, అకాల వర్షాలకు భారీగా పంట నష్టం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ లోని నిర్మల్, మంచిర్యాల, ఆదిలాబాద్, జిల్లా లోని పలు మండలాలలో కురిసిన భారీ వర్షానికి కోత కు వచ్చిన వరి పంట నేలకొరిగింది. పలు గ్రామాల్లో ఐకేపీ, పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా కొం దరు రైతులు తీసుకువచ్చిన వరిధాన్యం కొనుగోళ్లలో జాప్యమైంది. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసిపోయింది. తడిసిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరారు. గిమ్మ గ్రామంలో ఆదివారం ఈదురుగాలుల వర్షంతో పిడుగు పడి ఒకరు మృతి చెందగా,అందులో తీవ్ర గాయాలు పాలైన మరొకరు మృతి చెందారు. గిమ్మ గ్రామానికి యువ రైతు మందస సంటెన్న పొలం పనులకు వెళ్లి వస్తుండగా పిడుగు పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడిన సంటెన్నను హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అర్ధరాత్రి 12 గంటల సమయంలో పరిస్థితి విషమించే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదు రుగాలుల కుతోడు ఉరుములు, మెరుపులతో కూడిన వాన గంటకుపైగా కురవ డంతో రహదారులన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని తహ సీల్దార్ కార్యాలయం ఎదుట గల పోలింగ్ కేంద్రం,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రాల వద్ద వర్షపు నీరు నిలిచింది. మార్కెట్ యార్డులో ధాన్యం కుప్పలపై కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షం ధాటికి పలువురు రైతుల ధాన్యం కొట్టుకు పోవడంతో కాపాడుకునేందుకు రైతులు వర్షంలోనే అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. వారసంతలో చిరువ్యాపారులు వాన ధాటికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుభీరు మండలంలోని సిర్పెల్లి తండా, తదితర గ్రామాల్లో ఆదివారం ఉరుములు, మెరుపులు, గాలులతో కూడిన వర్షం కురిసింది. కోసి ఆరబెట్టిన మొక్కజొన్న, నువ్వు పంటలు తడిసి ముద్దయ్యాయి. సిర్పెల్లి తండాలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ గద్దె పై నుంచి పడిపోయింది పలుచోట్ల స్తంభాలు వంగిపోయి విద్యుత్తు సరఫ రాకు అంతరాయం ఏర్పడింది.

# బీజేపీ నేతలకు విషమ పరీక్షే....

హైదరాబాద్: తెలంగాణ బీజేపీ నేతలకు ఈ ఎన్నికలు కఠిన పరీక్ష. తెలంగాణ పై పార్టీ అధినాయకత్వం ఎన్నో హోప్స్ పెట్టుకుంది. గత ఎన్నికల్లోనే నాలుగు పార్లమెంటు నియోజకవర్గాల్లో విజయం సాధించింది. గత అసెంబ్లీలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే కమలం పార్టీ గెలిచింది. కానీ ఈసారి అలా కాదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణలో మూడో అతి పెద్ద పార్టీగా అవతరించింది. కొంచెం కష్టపడితే ఇక్కడ గెలవడం సులువని భావించిన అగ్రనేతలు ఎక్కువ సార్లు పర్యటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అమిత్ షా, కేంద్రమంత్రులందరూ తెలంగాణలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాల కోసం మరో ఇరవై రోజులు వెయిట్ చేయాలి. తెలంగాణలో పదిహేడు పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత అత్యధిక స్థానాలు గెలుచుకునేది తెలంగాణలో మాత్రమేనని నమ్మకం. అందుకే ఇక్కడ నేతలకు గత కొన్నేళ్లుగా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డిని నియమించారు. రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ను ఎంపిక చేశారు. అంతేకాదు ఇంద్రసేనారెడ్డి, దత్తాత్రేయలకు గవర్నర్ గిరీ లభించింది. ఇన్ని పదవులు ఇచ్చింది పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమేనన్నది అందరికీ తెలిసిందే. అందుకే ఈసారి ఎక్స్‌పెక్టేషన్స్ తెలంగాణపై ఎక్కువగా ఉన్నాయి. కనీసం ఎనిమిది నుంచి పది స్థానాల్లో గెలవాలన్న లక్ష్యాన్ని నేతలకు నిర్దేశించారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తే రానున్న కాలంలో తెలంగాణ నుంచి మరింత మందికి పదవులు దక్కే అవకాశముందని ఇప్పటికే సంకేతాలు పంపిన కేంద్ర నాయకత్వం పార్టీ నాయకులకు ఎప్పటికప్పుడు స్వీట్ వార్నింగ్ లు ఇస్తూనే ఉంది. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పాటు మరికొన్ని స్థానాలు కమలం ఖాతాలో పడాలని ఈసారి ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువగా టిక్కెట్లు కూడా కేటాయించారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆర్థికంగా, సామాజికంగా మాత్రమే కాకుండా ఓటు బ్యాంకును పెంచుకునే విధంగా హైదరాబాద్ వంటి నియోజకవర్గంలోనూ ఈసారి విలక్షణమైన వారిని ఎంపిక చేసింది. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో కలసినా అక్కడ ఆరు పార్లమెంటు నియోజకవర్గాల్లోనే పోటీకి దిగింది. అక్కడ కంటే తెలంగాణలో ఎక్కువ స్థానాలు గెలవాలన్నది పార్టీ అగ్రనేతల లక్ష్యం. ఎందుకంటే అక్కడ కూటమితో ఉండటంతో గెలిచినా పార్టీ బలోపేతం సాధ్యం కాదు. అందుకే తెలంగాణలో టీడీపీతో కానీ, జనసేనతో కానీ పోటీ చేయకుండా ఒంటరిగానే పోటీకి దిగింది. అదే ఇప్పుడు తెలంగాణ నేతలకు అసలు సమస్యగా మారింది. ఎక్కువ స్థానాలు గెలుచుకోకపోతే మాత్రం ఇక్కడి నేతలను ఖచ్చితంగా పార్టీ నాయకత్వం పక్కన పెడుతుందన్న ప్రచారం జరుగుతుండటంతో అందరిలోనూ అదే టెన్షన్ నెలకొంది. మరి చివరకు తెలంగాణ నేతలు ఏ మేరకు సక్సెస్ అవుతారన్నది చూడాల్సి ఉంది. మరో ఇరవై రోజులు మాత్రమే రిలీఫ్. ఫలితాలు వచ్చిన తర్వాత కానీ అసలు విషయం తెలియదు.

# కుటుంబమే సౌభాగ్యం!

**- సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**- తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో కుటుంబ దినోత్సవం**

జగిత్యాల: సమాజాభివృద్ధికి కుటుంబమే సోపానంగా నిలుస్తుందని, కుటుంబాల ప్రగతికి ప్రభుత్వాలు కూడా ప్రధాన భూమికను నిర్వహించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు ఆదర్శ కుటుంబాలను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కుటుంబాల ప్రాధాన్యతను గుర్తించిన ఐక్యరాజ్య సమితి 1994 లో అంతర్జాతీయ కుటుంబ దినోత్సవంను ప్రతి ఏటా మే 15 న పాటించాలని సభ్యదేశాలకు పిలుపు నిచ్చింది. ప్రతి ఏటా ప్రత్యేక నినాదముతో ఈ దినోత్సవం జరుపుతుండగా 2024 నినాదంగా "వైవిధ్యాన్ని స్వీకరించడమే కుటుంబాలకు బలం "అనే అంశాన్ని తీసుకున్నారన్నారు. భారత దేశంలో దాదాపు 140 కోట్ల జనాభాలో 25 కోట్ల కుటుంబాలు ఉన్నాయని అంచనా కాగా నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి కుటుంబాల సంస్కృతి ప్రధానమైన భారత దేశంలో కుటుంబాలు కాలక్రమంలో ఎన్నో మార్పులకు లోనవుతున్నాయని వివరించారు. స్వల్ప వివాదాలతో భార్యాభర్తలు విడిపోవడం,సింగిల్ ఫాదర్ లేదా మదర్ తో పిల్లలు ఎదగడం వంటివి కొన్ని కుటుంబాల్లో కనబడుతున్నాయని,అయితే కుటుంబంతో కాకుండా ఒంటరిగా నివసించే వారిలో శారీరక సమస్యలు పెరుగుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నాన్న నాయకత్వం,అమ్మ అమృత ప్రేమ నీడన పెరిగిన పిల్లలు జాతి రత్నాలు అవుతారని, కుటుంబ బందాలను యధాతథంగా ఉంచుకోవడం అవసరమని గుర్తుచేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్,జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెలముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, కోశాధికారి సింగం గంగాధర్ ,సంయుక్త కార్యదర్శి బొబ్బాటి కరుణ,వివిధ సంఘాల ప్రతినిధులు వెంకట్ రామారావు,భాస్కర్ రావు,పురుషోత్తమ రావు,సయ్యద్ యూసుఫ్ ,కొండాపూర్ యాకూబ్,చిట్ల గంగాధర్,సామ సత్యం రావు,గంగం జలజ విజయ ,తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెక్షన్ అధికారుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**ఈ నెల 20 నుండి 25వ తేది వరకు 27 మంది అధికారులు జిల్లాలోని రేగొండ, మహాదేవపూర్, భూపాలపల్లి, కాటారం, గన్ పూర్ మండలాల్లో పర్యటన**


జయశంకర్ భూపాలపల్లి,: ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం మన జిల్లాకు వస్తున్నారని, ఎలాంటి లోటు పాట్లు రాకుండా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. బుధవారం ఐడిఓసి మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేది వరకు కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు రానున్న సందర్భంగా పంచాయతి రాజ్ శాఖల అధికారులతో పర్యటనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 మంది అధికారులు 5 రోజుల పాటు జిల్లాలోని భూపాలపల్లి మండలం గొర్లవీడు, కాటారం మండలం గంగారం, మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, రేగొండ మండలం కొడవటంచ, గన్ పూర్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ అభివృద్ధి పథకాలప అధికారుల బృందం అధ్యయనం చేయనున్నారని అన్నారు. అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉన్నందున, బస చేసేందుకు అలాగే భోజన సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఏర్పాటు చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి అధికారులు వస్తున్నారని మన ప్రాంతం పై వారికి అవగాహన తక్కువగా ఉంటుందని ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. గ్రామాల్లో పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అధికారుల బృందానికి చూపించాలన్నారు. ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు తదితర అంశాలను పరిశీలించే అవకాశం ఉన్నందున అధికారులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ పర్యటన పర్యవేక్షణకు డిపిఓ నారాయణరావును నోడల్ అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమార్ స్వామి, డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఆయా మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ల ప్రమోషన్ కు టెట్ గండం

హైదరాబాద్: పార్లమెంటు ఎన్నికల అనంతరం ప్రభుత్వం ప్రమోషన్లు కల్పిస్తుందని ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు టెట్ గండంగా మారింది. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ నిబంధనలను అనుసరించి టెట్లో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రమోషన్లకు అర్హులు అన్న నిబంధన ఉపాధ్యాయుల పదోన్నతుల ఆశలపై నీళ్లు చల్లిందనడంలో అతిశయోక్తి లేదు. టీచర్ల పదోన్నతి, బదిలీల వ్యవహారం. ఉపాధ్యాయేతర ఉద్యోగులు క్రమంగా పదోన్నతులు పొందుతూ ఉన్నత స్థానాలకు చేరుతుంటే టీచర్లు మాత్రం కోర్టు కేసుల నేపథ్యంలో, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుదీర్ఘకాలం ఎటువంటి పదోన్నతి లేక ఉన్న కేడర్లోనే పదవీ విరమణ చేస్తుండడం విచారకరం. పై కేడర్ ప్రమోషన్కు సంబంధించిన అన్ని అర్హతలు ఉన్నప్పటికీ దశాబ్దంపైగా జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్, ఎంఈఓ, డిప్యూటీ ఈవో వంటి తదితర పోస్టులతో పాటు పాఠశాల స్థాయి హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు కూడా ప్రమోషన్లు పొందలేకపోవడం శోచనీయం. ఉన్నత పాఠశాలల్లో చాలాచోట్ల హెడ్మాస్టర్ల పోస్టులు ఖాళీగా ఉండి ఇంచార్జీల పాలనలో స్కూల్స్ నడవడం, సబ్జెక్టు టీచర్ల కొరత ఉండడం వల్ల పిల్లలు ఆయా సబ్జెక్టులలో బోధన అందకపోవడం వంటి బోధనాపరమైన సమస్యలతో పాఠశాల విద్య సతమతమవుతున్నది. హైస్కూల్ స్థాయి పోస్టుల వరకు మేనేజ్ మెంట్ వారీగా పదోన్నతులు ఇవ్వడానికి, బదిలీలు నిర్వహించడానికి ప్రభుత్వం అంగీకరించి ప్రక్రియ ప్రారంభించింది. ఎనిమిది సంవత్సరాల తరువాత గత ఏడాది ఆగస్టులో ప్రభుత్వం పదోన్నతులకు షెడ్యూల్ విడుదల చేసింది. జోన్-1లో ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ వరకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వం కోర్టు కేసుల మూలంగా జోన్-2లో పదోన్నతుల ప్రక్రియను నిలిపివేసింది. న్యాయస్థానం నుంచి పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ లభించడంతో ప్రభుత్వం ఎన్నికల తదుపరి పదోన్నతులు కల్పిస్తుంది అనుకుంటే ఇప్పుడు టెట్ అడ్డంకిగా మారింది. ఇప్పుడు రిటైర్మెంట్ కు దగ్గరగా ఉండి ఈ వయస్సులో టెట్కు సంసిద్ధులు కావడం సీనియర్లకు అసాధ్యం. పైగా ఇన్నేళ్లుగా ఏదో ఒక సబ్జెక్టుకు పరిమితమై ఆ సబ్జెక్టును బోధిస్తున్నవారు ఇప్పుడు అన్ని సబ్జెక్టులు అధ్యయనం చేయడం వాటిలో జ్ఞాన సముపార్జన చేయడం సాధ్యంకాని పని. ఇప్పుడు అకస్మాత్తుగా ఇంగ్లీషు, సైన్సు, గణితం, సోషల్ సబ్జెక్టులపై అవగాహన పెంచుకొని వాటిలో పరీక్ష రాయడం ఉత్తీర్ణత చెందడం గగన కుసుమమేనని చెప్పక తప్పదు. నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ విద్యాహక్కు చట్టాన్ని అనుసరించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించే ప్రతివారు టెట్ అర్హత సాధించాలని నిబంధనను 2010లో విధించింది. ఈ నిబంధనను కేవలం ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించే వారికే గాక ఇన్ సర్వీసు టీచర్లకు కూడా వర్తింపజేయడంతో సర్వీస్ టీచర్లకు తిప్పలు తప్పడం లేదు. అయితే అప్పటి మన రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఉత్తర్వుల సంఖ్య.36 ను విడుదల చేస్తూ 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు ఇస్తున్నట్టు ఆ ఉత్తర్వులలో పేర్కొన్నది. 2015 నుంచి 2023 వరకు విడుదలైన ప్రతి టెట్ నోటిఫికేషన్లో 2010 కంటే ముందు నియామకం పొందిన టీచర్లకు టెట్ మినహాయింపు విషయాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. దానితో సీనియర్ టీచర్లు ఎవరు కూడా టెట్ గురించి ఆలోచించలేదు. ఇటీవల హైకోర్టు టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వ విద్యాశాఖ 2024లో విడుదల చేసిన టెట్ నోటిఫికేషన్లో మినహాయింపు విషయాన్ని తొలగించింది. అయితే 2010కి ముందు నియామకమైన టీచర్లకు ప్రమోషన్ల కొరకు టెట్ అవసరం లేదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడం కోసంమెరుపు. ఆ తీర్పు నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్.సి.టి.ఈ నుండి అనుమతి తీసుకుని ఇన్ సర్వీస్ టీచర్లలో 2010 కంటే ముందు నియామకం పొందినవారికి టెట్ నుండి మినహాయింపు ఇచ్చి వెంటనే పదోన్నతులు బదిలీలు చేపట్టాలి. ఎస్జీటీ, ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ఎం రెండు కూడా ఒకే లెవెల్ పోస్టులు కాబట్టి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ప్రమోషన్ కు టెట్ అవసరం ఉండదని, అలాగే భాషా పండితులుగా నియామకం పొందిన టీచర్లు పనిచేస్తున్న లెవెల్ హై స్కూల్ స్థాయికాబట్టి వారికి కూడా టెట్ అవసరం లేదని, స్కూల్ అసిస్టెంట్ లు పనిచేసేది కూడా హై స్కూల్ స్థాయే కాబట్టి వారికి టెట్ ఉత్తీర్ణత అవసరం లేదన్న వాదనలు వినిపిస్తున్నా నేటికీ ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో టీచర్లు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. 2010 కంటే ముందు నియామకం పొంది, సీనియారిటీ ఉండి పదవీ విరమణకు చేరువగా ఉన్న టీచర్ల పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి. ఆ దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చొరవ తీసుకుని పదోన్నతులకు ఆటంకాలను తొలగిస్తారని ఉపాధ్యాయ లోకం ఆశగా ఎదురు చూస్తున్నది.

# మ్యుటేషన్లతో భారత్‌లో కొత్త కోవిడ్ వేరియంట్లు

న్యూఢిల్లీ: భారత్‌లో కొత్త కోవిడ్ వేరియంట్లు ప్రబలుతున్నాయి. మ్యుటేషన్లతో ఆ వేరియంట్లు వ్యాపిస్తున్నాయి. వాటిని సంయుక్తంగా ఫ్లిర్ట్ అని పిలుస్తున్నారు. ఓ మీడియా కథనం ప్రకారం ఇటీల అమెరికా కోవిడ్ కేసుల సంఖ్య పెరగడానికి ఆ ఫ్లిర్ట్ వేరియంట్లే కారణమని తెలుస్తోంది. కొత్త వేరియంట్లలో కేపీ.2, కేపీ1.1, ఎఫ్ఎల్ఐఆర్టీ ఉన్నాయి. మ్యుటేషన్ల నుంచి వచ్చిన పదాలతో ఈ వేరియంట్లకు నామకరణం చేశారు. జేఎన్.1 వేరియంట్ నుంచి ఈ కొత్త వేరియంట్ల మ్యుటేషన్ అయినట్లు తెలుస్తోంది. కేపీ.2 వేరియంట్ ఏంటో తెలుసుకుందాం. ఇది ఒమిక్రాన్ జేఎన్.1 వేరియంట్ నుంచే పుట్టింది. ఇక జేఎన్.1 కేసుల సంఖ్యను ఈ కొత్త వైరస్ దాటేస్తున్నది. అమెరికా, కెనడా దేశాల్లో కేపీ.2 వేరియంట్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఫ్లిర్ట్ కేసులు కూడా అమెరికాలోశరవేగంగా వ్యాపిస్తున్నాయి. వీటినే ఇండియాలో కూడా డిటెక్ట్ చేశారు. మహారాష్ట్రలోనే కేపీ.2కు చెందిన 91 కొత్త కేసులను గుర్తించారు. కర్నాటకలో కూడా ఈ కేసుల వల్ల ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ నెలలో ఈ వేరియంట్ చాలా డామినాంట్‌గా ఉన్నది. జనవరిలో తొలిసారి ఈ కేసుకు చెందిన ఆనవాళ్లు గుర్తించారు. థానే, సోలాపూర్, పూణె, అమరావతి, నాసిక్, అహ్మద్‌నగర్, ఔరంగబాద్, లాతూర్, సంఘ్లియోన్ పట్టణాల్లో ఈ కేసులను పసికట్టారు. ఎస్ ప్రోటీన్‌లో మూడు సబ్‌స్టిట్యూషన్స్ ఉండడం వల్ల.. కేపీ.2 వేరియంట్.. జేఎన్.1 నుంచి వచ్చినట్లు నిర్ధారణ అవుతు న్నది. కోవిడ్ కేసుల్లో కేపీ.1 వల్ల 28 శాతం కేసులు నమోదు అవుతు న్నట్లు తెలుస్తోంది. ఇక కేపీ.1.1 వేరియంట్ వల్ల కేవలం



7.1 శాతం కేసులు మాత్రమే నమోదు అవుతున్నాయి. ఇమ్యూనిటీ నుంచి తప్పించు కోవడంలో జేఎన్.1తో పోలిస్తే కేపీ.2 ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వేరియంట్‌తో ఎక్కువ ఇన్ఫెక్షన్ జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న వాళ్లకు కూడా కేపీ.2 వేరియంట్ సోకే ప్రమాదం ఉందని కొలంబియా యూనివర్సిటీ వైరాలజిస్ట్ డాక్టర్ డేవిడ్ హో తెలిపారు. ఫ్లిర్ట్ వేరియంట్ వల్ల.. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, ముక్కు కారడం, తల-ఒళ్లునొప్పులు, ఛాతి పట్టేయడం, శ్వాససరిగాతీసుకోలేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

# గెలుపు, ఓటములు నిర్ణయించే రూరల్ ఓటరు



వరంగల్: రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్సభ ఎన్నికల్లో మరోసారి పల్లె ఓటెత్తింది. ఎప్పటిలెక్కనే పట్టణ ఓటర్లు నిరాశపర్చారు. గెలుపోటములను డిసైడ్ చేసేది రూరల్ ఓటు బ్యాంకే కావడంతో గ్రామాల్లో నమోదైన ఓట్లు ఎటువైపు మళ్లాయనే దానిపై పొలిటికల్ లీడర్లు, క్యాండిడేట్లు లెక్కలు వేసుకుంటున్నారు. ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపారనే దానిపై ఓ అంచనాకు వస్తున్నారు. రూరల్లో నమోదైన పోలింగ్ ఎవరికి లాభం చేకూరుస్తుందని.. ఏయే పోలింగ్ సెంటర్లో ఎంత ఓటింగ్ శాతం నమోదైందన్న వివరాలు తెప్పించుకొని విశ్లేషించుకుంటున్నారు. గెలుపు తమదంటే తమదేనని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సాధారణంగా జనరల్ ఎలక్షన్స్ లో ఓటింగ్ శాతం పెరిగితే అది అధికార పార్టీకి వ్యతిరేకమని పలు ఎన్నికల్లో స్పష్టమైంది. ఇవి పార్లమెంట్ ఎన్నికలు కావడంతోపాటు అందులోనూ ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటి ఓటింగ్శాతానికి చేరువైంది. అర్బన్తో చూస్తే రూరల్ ఏరియాల్లో ఎక్కువ పోలింగ్ శాతం నమోదు కావడంతో.. అది ఎవరికి కలిసి వస్తుందని లీడర్లు లెక్కలు తీస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పల్లె ఓటర్లు బీఆర్ఎస్ను కాదని, కాంగ్రెస్కు పట్టం కట్టినట్లు..లోక్సభ ఎన్నికల్లోనూ మళ్లీ అదే సీన్ రిపీట్ అవుతుందని, తమవైపే పల్లె జనం ఉన్నారని కాంగ్రెస్ నేతలు నమ్ముతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లోని ఓటింగ్పై టెన్షన్ పట్టుకున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో రూరల్ ఓటర్లు తమను దెబ్బ కొట్టారని, ఇప్పుడూ అదే పరిస్థితి రిపీట్ అవుతుందేమోనని గులాబీ నేతలు కలవరపడుతున్నారు. ఇక, అర్బన్ ఏరియాల్లో ఎక్కువగా ప్రభావం చూపే బీజేపీ..రూరల్ పోలింగ్ శాతాన్ని చూసి కాస్త ఆందోళన చెందుతున్నది. ముఖ్యంగా అభ్యర్థుల తలరాతలు మార్చే అవకాశాలున్న మైనార్టీలతోపాటు మహిళా ఓటర్లు, రైతులు ఏ పార్టీకి మొగ్గ చూపారోనని అన్ని పార్టీల నేతలు ఆరా తీస్తున్నారు. రూరల్ ఓటింగ్ అంతా తమ ఖాతాలోకి వస్తుందనే ధీమాను కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆ పార్టీ .. అధికారంలోకి వచ్చిన కొన్నిరోజుల్లోనే అమలులోకి తెచ్చిన ముఖ్యమైన స్కీములు లాభం చేకూరుస్తాయని భావిస్తున్నది. అధికారంలోకి వచ్చిన రెండో నెల నుంచే ప్రతి నెలా 10వ తేదీ లోపు ఆసరా పెన్షన్లు పంపిణీ చేయడంతో 60 ఏండ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తమ పార్టీవైపు మొగ్గుచూపినట్లు కాంగ్రెస్ నేతలు అంచనా వేసుకుంటున్నారు. ఇక రైతుభరోసా పంపిణీని పోలింగ్ కంటే నాలుగు రోజుల ముందే పూర్తి చేయడం, పంద్రాగస్టులోపు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం వల్ల రైతులు కూడా తమవైపు నిలిచి ఉంటారని కాంగ్రెస్ లెక్కలు వేసుకుంటున్నది. రాష్ట్రంలో 1.67 కోట్ల మంది మహిళ ఓటర్లు ఉండగా.. ఇందులో 70 శాతం ఓట్లు రూరల్ ఏరియాల్లోనివే. గ్రామాల్లో నమోదైన పోలింగ్పై బీజేపీ, బీఆర్ఎస్ ఎటూ తేల్చుకోలేకపోతున్నవి. పట్టణాల నుంచి రూరల్కు బీజేపీ విస్తరించిందని.. ఆ ఓట్లు తమవేనని ఆ పార్టీ నేతలు బయటికి చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం అలా కనిపించడంలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే మోదీ చరిష్మాతో యూత్ ఓట్లు తమకే పడి ఉంటాయని కమలం నేతలు నమ్ముతున్నారు. ఎక్కడెక్కడ ఎంతమంది యూత్ ఓటర్లు ఉన్నారో లెక్కలు తెప్పించుకొని పరిశీలిస్తున్నారు. ఇక.. కరెంట్, నీళ్లు, కల్యాణ లక్ష్మిరుణమాఫీ వంటివాటిపై కాంగ్రెస్ పార్టీపై తమ పార్టీ చీఫ్కేసీఆర్ చేసిన విమర్శలతో గ్రామాల్లో మళ్లీ ఓటు తమ వైపే టర్న్ అయి ఉంటుందని బీఆర్ఎస్ లీడర్లు భావిస్తున్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో రూరల్ ఓటర్లతోనే కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టింది. రైతులు, యువత, మహిళలు బీఆర్ఎస్ను పక్కన పెట్టి.. కాంగ్రెస్కు జై కొట్టారు. అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ కూడా చెల్లాచెదురైంది. ఇంకా రూరల్లో ఓట్లు పడి ఉంటాయా అనే అనుమానం కూడా ఆ పార్టీ నుంచే వస్తున్నది. కిందిస్థాయి లీడర్లు మాత్రం వాస్తవ విషయం తెలిసిప్పటికీ పైకి పాజిటివ్గా రిపోర్టు ఇస్తున్నట్లు సమాచారం. స్టేట్ యూనిట్గా చూస్తే కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా లోక్సభ ఎన్నికలు జరిగాయి. ఓటర్లు కూడా నేషనల్ ప్రాస్పెక్టివ్లోనే ఈ ఎన్నికలను చూసినట్లు చర్చ జరుగుతున్నది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చూస్తే.. 13 సెగ్మెంట్లలో ప్రతి సెగ్మెంట్లో యావరేజ్గా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలకు చెందినవే ఉన్నాయి. రెండు, కొన్నిచోట్ల మూడు చొప్పున పూర్తిగా అర్బన్ లేదా 75 శాతం మేర పట్టణ ప్రాంత ఓటర్లను కలిగి ఉన్నాయి. మిగిలిన నాలుగింటిలో సికింద్రాబాద్, హైదరాబాద్, మల్కాజ్గిరిల్లో పూర్తిగా, చేవెళ్లలో కొంత పార్ట్ పట్టణ ప్రాంతంలో ఉన్నది. అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గాలతో చూస్తే రూరల్ నియోజకవర్గాల్లో యావరేజ్గా 68 శాతం నుంచి 75 శాతం మేర పోలింగ్ నమోదైంది. కొన్ని చోట్ల 80 శాతానికి చేరింది. అదే పట్టణ ప్రాంత అసెంబ్లీ నియోజకవర్గాల్లో 58% నుంచి 65% లోపు ఉన్నది. ఈ లెక్కన గెలుపోటము లను, మెజార్టీని తారుమారు చేసేది పూర్తిగా రూరల్ ఓటు బ్యాంకే కావడంతో మరింత లోతు గా పార్టీలు ఫీడ్ బ్యాక్తెప్పించుకుంటున్నాయి.

# ఆగని రైతుల ఆందోళన

భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలో రోడ్డు ఎక్కిన రైతన్నలు వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ధాన్యం పోసి నిప్పు పెట్టారు. దాంతో నాలుగు కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆరుకాలం కష్టపడి పండించిన పంట కల్లాల వద్దకు వచ్చిన నెల రోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు రోడ్డు ఎక్కారు. బీబీనగర్ మండలం గూడూరు వద్ద రోడ్డుపై వరి ధాన్యాన్ని పోసి నిరసన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఇటు అధికారులు కానీ మిల్లర్లు కానీ రైతుల నిలువుగా దోచుకుంటున్నారని ఇకనైనా రైతులని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు..

# మహిళ ఆత్మ హత్యా యత్నం

మైలవరం: ఇబ్రహీంపట్నం మండలం తుమ్మల పాలెం గ్రామానికి చెందిన మహిళ ఇబ్రహీంపట్నం లోని వి టి పిఎస్ కెనాల్ లో దూకి ఆత్మ హత్యాయత్నం చేసింది. అటుగా వెళ్తున్న ఇబ్రహీంపట్నం ఆంజనేయ స్వామి ఆలయంలోప్రధాన అర్చకుడు రవిదత్తా మహిళ కాలువలో దూకడం గమనించి ప్రాణాలకు తెగించి ఉధృతంగా ప్రవహిస్తోన్న కాలువలో దూకి ఆమెను కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సకాలంలో స్పందించి మహిళ ప్రాణాలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా సాహసం చేసిన అర్చకుడు రవిదత్తా ను స్థానికులు ప్రశంసించారు. మహిళ ఆరోగ్యం పరిస్థితి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం: లోక్ సభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు.

# సమ్మర్ క్యాంపుల్లో పిల్లలు ఎంజాయ్

హైదరాబాద్: సిటీ లో జీహెచ్ఎంసీతో పాటు ప్రైవేట్ సెంటర్లలో సమ్మర్ క్యాంపుల్లో పిల్లలు మస్త్ ఎంజాయ్ చేస్తున్నారు. గతేడాది మేలో ఇదే సమయానికి కేవలం 4, 000 లోపు రిజిస్ట్రేషన్లు మాత్రమే వచ్చాయి. ఈ ఏడాది 16, 000 మంది రిజిస్ట్రేషన్స్ చేసుకున్నారు. అత్యధికంగా ఖైరతాబాద్ జోన్ లో 8000 మంది ఉండగా, సికింద్రాబాద్ జోన్ లో 3,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మిగతా నాలుగు జోన్లలో వెయ్యిమంది చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరోవారం రోజుల్లో ఈ సంఖ్య 50 వేల వరకు పెరిగే చాన్స్ ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మర్ క్యాంపుల్లో ఎక్కువగా స్విమ్మింగ్, క్రికెట్, షటిల్ గేమ్స్ కు ఫుల్ డిమాండ్ ఉంది. ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల్లో 30 నుంచి 40 శాతం వీటికోసమే ఉన్నాయి. అటు ప్రైవేట్ సెంటర్లలోనూ వీటికే ఎక్కువగా డిమాండ్ ఉన్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండటంతో స్విమ్మింగ్ పై ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతున్నారు. గత నెల 25 నుంచి ప్రారంభమైన జీహెచ్ఎంసీ సమ్మర్ క్యాంపులు ఈనెల 31వ తేదీ వరకు కొనసాగుతాయి. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లను బట్టి ఫీజులు ఉన్నాయి. సిటీలో ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్స్ 300 లకుపైనే ఉన్నాయి. ప్రస్తుతం సమ్మర్ సీజన్ కావడంతో అన్నిచోట్ల రద్దీ ఉంది. స్కూల్స్, కాలేజీలకు హాలీడేస్ కావడంతో పిల్లలు పెద్ద ఎత్తున వెళ్తున్నారు. పెద్దలు కూడా స్విమ్మింగ్ కు వస్తున్నారని నిర్వాహకులు చెబుతున్నారు. ప్రైవేట్ సెంటర్లలో స్విమ్మింగ్ పూల్స్ ని బట్టి రోజుకు 100 నుంచి 500 దాకా తీసుకుంటున్నారు. అథ్లెటిక్స్, ఆర్చరీ, బాల్ బాడ్మింటన్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, బేస్ బాల్, బాక్సింగ్, క్రికెట్, చెస్, సైక్లింగ్, ఫెన్సింగ్, ఫుట్ బాల్, జిమ్నాస్టిక్, హాకీ, హ్యాండ్ బాల్, జూడో, కరాటే, కబడ్డీ, ఖోఖో, కార్ఫ్ బాల్, మాల్ కంబా వంటి 44 రకాల గేమ్స్లో కోచింగ్ ఇస్తున్నారు. ఇందులో షటిల్, బాస్కెట్ బాల్, టెన్నిస్ క్రీడలకు రూ.50 ఉండగా, మిగతా అన్నింటికి రూ.10 మాత్రమే ఫీజు ఉంది. రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లిస్తే సరిపోతుంది. క్యాంపులు పూర్తయిన తర్వాత జీహెచ్ఎంసీ తరపున సర్టిఫికెట్ కూడా అందిస్తారు. 6 నుంచి 16 ఏండ్లలోపు ఉండి ఆసక్తి ఉన్నవారు బజూనీతీబిబ.ఐష్ట్రఎఞ.ఐనీల.తిని వెబ్ సైట్ లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని , ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయని ఖైరతాబాద్ జోన్ గేమ్స్ ఇన్ స్పెక్టర్ మాధవి తెలిపారు.

# పోలీసులు కొట్టారంటూ బిఆర్ఎస్ నాయకులు ధర్నా

భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ లో ఓ గిరిజనుడిని పోలీసులు చితకబాదారంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మండలంలోని ఆనంతారం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కేంద్రంలోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ వ్యక్తి మొబైల్ ఫోన్ తో రావడం గమనించిన నవీన్ అనే ఓటర్ మొబైల్ తో ఎలా అనుమతిస్తున్నారంటూ పోలీసులని అడగగా గమనించిన పోలీసులు సదరు వ్యక్తి నుంచి మొబైల్ తీసుకుని లోపల పంపించారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ వ్యక్తి ఓటర్ ని బెదిరిస్తూ నీ సంగతి చూస్తానంటూ బెదిరించాడని, ఈరోజు ఉదయం పోలీసులు మాట్లాడే పని ఉందంటూ స్టేషన్ కు పిలిచి చితకబాదారని, కేసు కూడా ఫైల్ చేయకుండా నాపై దాడి చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నాను అంటూ నవీన్ ఆవేదన చెందుతున్నాడు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ పాలనలో ఇలాంటి ఘటనలు జరగలేదని, తక్షణమే నిందితులపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# రిటైర్మెంట్‌పై కోహ్లీ ప్రకటన! ఒక్కసారిగా ఇలా దేనికి? షాక్‌లో ఫ్యాన్స్!

టీమిండియా స్టార్ క్రికెటర్, ఫేస్ ఆఫ్ ది వరల్డ్ క్రికెట్ విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌పై స్పందించాడు. తన రిటైర్మెంట్ గురించి ఎవరు మాట్లాడకముందే..

క్రికెట్ అభిమానులను షాక్ గురి చేస్తూ.. సంచలన ప్రకటన చేశాడు. ప్రస్తుతం కోహ్లీ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఒంటి చేత్తో గెలిపిస్తున్నాడు. తొలి 8 మ్యాచ్‌ల్లో 7 ఓటములు చవిచూసిన తర్వాత కూడా ఆర్సీబీ ప్లే ఆఫ్స్ రేసులో ఇంకా ఉందంటే.. అందుకు కారణం విరాట్ కోహ్లీ. ఈ ఐపీఎల్ తర్వాత కోహ్లీ టీ20 వరల్డ్ కప్ 2024లో టీమిండియాకు కొండంత అండకానున్నాడు.



విరాట్ కోహ్లీ 2.%వా%గా రెచ్చిపోతున్న తరుణంలో.. మరో ఐదారేళ్ల పాటు కోహ్లీ క్రికెట్ ఆడుతాడని భారత క్రికెట్ అభిమానులు ధీమాగా ఉన్న సమయంలో రిటైర్మెంట్ గురించి కీలక ప్రకటన చేసి అందరి ఆశ్చర్యానికి గురి చేశాడు. కోహ్లీ మాట్లాడుతూ.. 'క్రీడాకారుడిగా, మా కెరీర్‌కు ముగింపు తేదీ అంటూ ఒకటి ఉంటుంది. నేను ఎప్పటికీ ఆడుతూ ఉండలేను. ఇప్పటి వరకు ఆడిన క్రికెట్‌లో నాకు ఎలాంటి పశ్చాత్తాపం లేదు. ఆటలో కొనసాగినంత కాలం.. నా హండ్రెడ్ పర్సంట్ ఎఫర్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తాను. ఒక్కసారి నేను ఆట నుంచి దూరమైన తర్వాత.. మీకు కనిపించను' అని కోహ్లీ అన్నాడు. నిజానికి కోహ్లీ ఇప్పటికే చాలా సాధించాడు. అయినా కూడా కోహ్లీ కెరీర్‌లో పెద్దగా ఒడిదుడుకులు కూడా చూడలేదు. ఇప్పటి వరకు కూడా తన కెరీర్ అద్భుతంగా సాగింది. టీ20 వరల్డ్ కప్ 2022 కంటే ముందు కాస్త ఇబ్బంది పడిన కోహ్లీ.. ఆ తర్వాత మళ్లీ పుంజుకుని విధ్వంసం సృష్టిస్తున్నాడు. టీ20 వరల్డ్ కప్ 2022, వన్డే వరల్డ్ కప్ 2023లో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఐపీఎల్ 2023లో కూడా 600కి పైగా పరుగులు సాధించాడు. ఇప్పుడు ఈ సీజన్‌లో అ?త్యధిక పరుగులు చేసి.. బ్యాటర్‌గా ఆరెంజ్ క్యాప్ కోహ్లీ వద్దే ఉంది. ఇంత బాగా ఆడుతున్న కోహ్లీ.. ఇప్పుడు ఇలా రిటైర్మెంట్‌పై పరోక్షంగా స్పందిస్తూ.. ఎక్కువ కాలం ఆడలేను కదా అంటూ ప్రకటించాడు. ఈ మధ్య కోహ్లీపై వస్తున్న స్ట్రైక్‌రేట్ విమర్శలు కూడా కోహ్లీని బాధించినట్లు తెలుస్తోంది. అందుకే రిటైర్మెంట్ గురించి ఆలోచన మొదలుపెట్టాడా? అని క్రికెట్ అభిమానులు అనుకుంటున్నారు. మరి కోహ్లీ కామెంట్స్‌పై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# నందిని పసిడి వెలుగు

## హెప్టాథ్లాన్‌లో అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానం సత్తాచాటిన తెలంగాణ అథ్లెట్



భువనేశ్వర్: ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ టోర్నీలో తెలంగాణ స్టార్ అథ్లెట్ అగసర నందిని పసిడి కాంతులు విరజిమ్మింది.

అంచనాలను తలక్రిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరిచిన నందిని స్వర్ణ పతకాన్ని సగర్వంగా ముద్దాడింది. రెండు రోజుల పాటు జరిగిన హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో మొత్తం 5460 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అనామిక(4997, కేరళ), దీపిక(4817, తమిళనాడు) వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. తొలుత మంగళవారం జరిగిన నాలుగు ఈవెంట్లలో నందిని తనదైన ఆధిపత్యం ప్రదర్శించింది. 100మీటర్ల హర్డిల్స్ రేసును ఈ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థి 14.21సెకన్లలో ముగించి పతక పోటీని ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత జరిగిన హైజంప్‌లో 1.64మీటర్ల ఎత్తు దూకింది. షాట్‌పుట్‌లో 12.23మీటర్లు, 200మీటర్ల రేసును 25.23 సెకన్లలో ముగించింది. బుధవారం జరిగిన మిగతా మూడు ఈవెంట్లలోనూ నందిని తన జోరును కనబరిచింది. లాంగ్‌జంప్‌లో 5.64మీటర్లు, జావెలిన్‌త్రోలో 41.13మీటర్లు, 800మీటర్ల రేసును 2:25:06సెకన్లలో ముగించి నంబర్‌వన్‌లో నిలిచింది. మొత్తం ఏడు ఈవెంట్లు కలిపి 5వేలకు పైగా పాయింట్లను ఖాతాలో వేసుకుంది.

ఫెడరేషన్ కప్ సీనియర్‌టోర్నీలో పసిడి పతకం సాధించడం చాలా గర్వంగా ఉంది. ఓవైపు గాయం బాధిస్తున్నా..ప్రతీ పోటీలో ప్రత్యర్థులకు దీటైన పోటీనిచ్చాను. ఏడు ఈవెంట్లలో మెరుగైన ప్రదర్శన కనబరిచి అగ్రస్థానంలో నిలిచాను. వచ్చే నెలలో పంచకులలో జరుగనున్న టోర్నీలోనూ రాణించి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధిస్తానన్న ఆత్మవిశ్వాసం నాకుంది.

# హెడ్ కోచ్‌గా పదవిని తిరస్కరించిన ద్రవిడ్

హైదరాబాద్: టీమ్ ఇండియాకు సరికొత్త హెడ్ కోచ్ నియామకానికి బీసీసీఐ వేట మొదలుపెట్టింది. ఇప్పటికే ప్రకటన జారీ చేసింది. అవసరమైతే ద్రవిడ్ కూడా అప్లై చేసుకొనే అవకాశం కల్పించింది. మరోవైపు ద్రవిడ్ ఈ సారి టీ20 ప్రపంచ కప్ తర్వాత ఎట్టి పరిస్థితుల్లో కోచ్ పదవి నుంచి వైదొలగాలని బలంగా నిర్ణయించుకొన్నట్లు తెలుస్తోంది. ద్రవిడ్ కోచ్ పదవికి ఎటువంటి దరఖాస్తు పంపించదల్చుకోలేదని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. అతడు పొడిగింపును కూడా కోరుకోవడంలేదని వెల్లడించింది. భారత జట్టులోని కొందరు సీనియర్లు ద్రవిడ్‌ను సంప్రదించి కనీసం టెస్టు జట్టుకు మరో ఏడాది పాటు కోచ్‌గా కొనసాగాలని అడిగినట్లు దానిలో పేర్కొంది. ఈ ప్రతిపాదనను ఆయన తిరస్కరించినట్లు సమాచారం. 2023 ప్రపంచకప్ తర్వాత తనకు లభించిన పొడిగింపునకు మించి కొనసాగ కూడదని బలంగా నిర్ణయించుకొన్నట్లు అర్థమవుతోంది. ఒక వేళ అతడు అంగీకరిస్తే ఫార్మాట్లకు వేర్వేరు కోచ్‌లను నియమించవచ్చని తెలుస్తోంది. కానీ, ఇప్పుడు ఆ అవసరం జట్టు యాజమాన్యానికి లేదు. కొత్త కోచ్ కోసం వేట ఇప్పుడే మొదలైంది. ఎన్‌సీఏ డైరెక్టర్ హెూదాలో పనిచేస్తున్న వీవీఎస్ లక్ష్మణ్ పేరు రేసులో వినిపిస్తోంది. గతంలో ద్రవిడ్ గైర్హాజరీలో జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన అనుభవం ఉంది. కాకపోతే టాప్ అభ్యర్థుల జాబితాలో ఉండకపోవచ్చని భావిస్తున్నారు.




# రైజర్స్‌కు సవాల్

- నేడు గుజరాత్ టైటాన్స్‌తో ఢీ
- ప్లే ఆఫ్స్ బెర్త్ వేటలో సన్‌రైజర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 17వ సీజన్ ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారింది. కోల్‌కత నైట్‌రైడర్స్,రాజస్థాన్ రెండు స్థానాలను ఖాయం చేసుకోగా మరో రెండు బెర్తుల కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌కు అవకాశాలు నామమాత్రం. కానీ సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, చెన్నై సూపర్‌కింగ్స్ గట్టిగా పోటీపడుతున్నాయి. రెండు మ్యాచులు సొంతగడ్డపై ఆడనున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ రేసులో హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది. నేడు గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లోనే టాప్-4లో బెర్త్ ఖాయం చేసుకునేందుకు రైజర్స్ రెడీ అవుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ 17వ సీజన్‌లో గ్రూప్ దశలో చివరి రెండు మ్యాచులకు సిద్ధమైంది. గ్రూప్ దశలో 12 మ్యాచుల్లో ఏడింట విజయాలు సాధించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి రెండు మ్యాచులను సొంతగడ్డ ఉప్పల్‌లో ఆడనుంది. ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పోటీపడుతున్న ఇతర జట్లు గ్రూప్ దశలో ఒకే మ్యాచ్ ఆడాల్సి ఉండగా.. పాట్ కమిన్స్ సేన మాత్రమే రెండు మ్యాచుల్లో ఆడనుంది. దీంతో చివరి రెండు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి ప్లే ఆఫ్స్ బెర్త్‌తో పాటు క్వాలిఫయర్ 1 మ్యాచ్‌లో ఆడటంపై సన్‌రైజర్స్ హైదరాబాద్ కన్నేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ నేడు ఉప్పల్ వేదికగా జరుగనుంది.


ఆ ఇద్దరిపైనే ఫోకస్ : సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి భారీ స్కోరుపై గురిపెట్టింది. పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను లాగేసుకునే వ్యూహంతో బరిలోకి దిగుతుంది. ఓపెనర్లు ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మలపైనే నేడు ఫోకస్ ఉండనుంది. ఈ ఇద్దరు 300 స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు పిండుకుంటున్నారు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి సన్‌రైజర్స్ స్కోరు మూడెంకలు తాకుతోంది. గత మ్యాచ్‌లో 167 లక్ష్యాన్ని 9.4 ఓవర్లలోనే ఊదేసిన ఓపెనర్లు నేడు అదే ఆత్మవిశ్వాసంతో క్రీజులోకి రానున్నారు. ట్రావిశ్ హెడ్, అభిషేక్ శర్మ ప్రదర్శన సన్‌రైజర్స్‌కు కీలకం కానుంది. మిడిల్ ఆర్డర్‌లో హెన్రిచ్ క్లాసెన్ తనదైన షో చూపించాల్సిన సమయం వచ్చింది. నితీశ్ కుమార్ రెడ్డి, అబ్దుల్ సమద్, షాబాజ్ అహ్మద్‌లు సైతం మంచి ఫామ్‌లో ఉండటం సన్‌రైజర్స్‌కు అదనపు బలం. కెప్టెన్ పాట్ కమిన్స్ మిడిల్ ఓవర్లలో బౌలింగ్ భారం మోస్తుండగా.. కొత్త బంతితో భువనేశ్వర్ కుమార్, డెత్ ఓవర్లలో టి. నటరాజన్‌లు సన్‌రైజర్స్‌కు కీలకంగా మారారు.

ఒత్తిడి లేకుండా : అహ్మదాబాద్‌లో కోల్‌కతతో మ్యాచ్ వర్షార్పణం కావటంతో గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరయ్యాయి. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఒత్తిడి లేకుండా టైటాన్స్ బరిలోకి దిగుతుంది. కొంతమంది కీలక ఆటగాళ్లు నేటి మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదు. దీంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది. సన్‌రైజర్స్‌ను గత మ్యాచ్‌లో టైటాన్స్ పేసర్లు, స్పిన్నర్లు కట్టడి చేశారు. కానీ ఇప్పుడు సన్‌రైజర్స్ బ్యాటర్లు మరింత భయంకర ఫామ్‌లో ఉన్నారు. సన్‌రైజర్స్ మాజీ ఆటగాళ్లు రషీద్ ఖాన్, కేన్ విలియమ్సన్‌పై టైటాన్స్ భారీగా ఆశలు పెట్టుకుంది. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ సహా డెవిడ్ మిల్లర్, రాహుల్ తెవాటియ రాణిస్తే టైటాన్స్ గట్టి పోటీ ఇచ్చేందుకు చాన్స్ ఉంది. మోహిత్ శర్మ, నూర్ అహ్మద్ బంతితో టైటాన్స్‌కు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం : ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు ఉప్పల్ పిచ్‌పైనే నమోదవుతున్నాయి. ఇక్కడ జరిగిన ఐదు మ్యాచుల్లో ఒక్క మ్యాచ్‌లోనే ఇరు జట్లు 200 ప్లస్ పరుగులు చేయలేదు. మిగతా నాలుగు మ్యాచుల్లో పరుగుల వరద పారింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బ్యాటింగ్ చేస్తే మరోసారి బ్యాటింగ్ రికార్డులు బద్దలు కావటం లాంఛనమే. నేడు హైదరాబాద్‌లో అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోతతో పాటు మ్యాచ్ సమయంలో చిరు జల్లులు సైతం కురిసే అవకాశం కనిపిస్తుంది. మ్యాచ్‌కు ఆటంకం కలిగించే స్థాయిలో వర్షం ఉండబోదని వాతావరణ శాఖ తెలిపింది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

# స్వదేశానికి ఇంగ్లండ్ క్రికెటర్లు.. మండిపడ్డ ఇర్ఫాన్ పఠాన్

ఇంగ్లండ్ క్రికెటర్లు ఐపీఎల్ నుంచి మధ్యలోనే నిష్క్రమిస్తున్నారు. టీ20 ప్రపంచకప్ నేపథ్యంలో ఆ దేశ బోర్డు క్రికెటర్లను వెనక్కి పిలిచింది. మెగా టోర్నీ నుంచి ఆటగాళ్లు అర్ధాంతరంగా వెళ్లిపోతుండడంపై ఇప్పటికే సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించారు. తాజాగా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్ సైతం సోషల్ మీడియా వేదికగా మండిపడ్డాడు. టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో శిక్షణ కోసం ఇంగ్లండ్ బోర్డు తమ దేశ క్రికెటర్లను వెనక్కి పిలువడంతో.. వరల్డ్ కప్‌కు ఎంపికైన ఆటగాళ్లు జాస్ బట్లర్ (రాజస్థాన్ రాయల్స్), ఫిల్ సాల్ట్ (కోల్‌కతా నైట్ రైడర్స్), విల్ జాక్స్ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), సామ్ కర్రాన్ (పంజాబ్ కింగ్స్) ఇంగ్లండ్‌కు బయలుదేరారు. ఆయా జట్లు ప్లే ఆఫ్ రేసులో కీలకమైన మ్యాచులున్నాయి.




ఈ నేపథ్యంలో ఇంగ్లండ్ ఆటగాళ్లు జట్లను వీడి వెళుండడంపై ఇర్ఫాన్ పఠాన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆటగాళ్లు ఉంటే పూర్తి సీజన్‌కు అందుబాటులో ఉండాలని.. లేకపోతే అసలు రావొద్దన్నాడు. గత రాత్రి రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగ్గా ఇంగ్లండ్‌కు చెందిన రాజస్థాన్ స్టార్ ప్లేయర్ జాస్ బట్లర్ అందుబాటు లేకుండాపోయాడు. స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు. సామ్ కర్రాన్ పంజాబ్ కింగ్స్ ఇవాళ స్వదేశానికి బయలుదేరనున్నాడు. ఈ క్రమంలో ఇర్ఫాన్ పఠాన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. వీరితో పాటు జానీ బెయిర్‌స్టో, ఫిల్ స్టాల్ సైతం స్వదేశానికి వెళ్లనున్నారు. ఇటీవల సునీల్ గవాస్కర్ సైతం టోర్నీ నుంచి ముందుగానే వెళ్లిపోయే ఆటగాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి సీజన్‌కు అందుబాటులో లేని ఆటగాళ్లకు జరిమానా విధించాలని, బోర్డులకు సైతం కమిషన్ ఇవ్వొద్దని పిలుపునిచ్చారు.

# పంజాబ్ మురిసింది

- రాజస్థాన్‌పై 5 వికెట్లతో గెలుపు
- ఛేదనలో శామ్ కరన్ అర్ధ సెంచరీ
- రాజస్థాన్ 144/9, పంజాబ్ 145/5



రాజస్థాన్ రాయల్స్ తడబడింది. గువహటిలో పంజాబ్ కింగ్స్ చేతిలో 5 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. టాప్-2లో చోటుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు పంజాబ్ కింగ్స్ షాక్ ఇచ్చింది. 145 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలోనే ముగించింది. ఛేదనలో కెప్టెన్ శామ్ కరన్ (63 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. లోకల్ స్టార్ రియాన్ పరాగ్ (48) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 144/9 పరుగులు చేసింది.

గువహటి: పంజాబ్ కింగ్స్ మురిసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 145 పరుగుల ఛేదనలో కెప్టెన్ శామ్ కరన్ (63 నాటౌట్, 41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీతో చెలరేగాడు. ప్రభుసిమ్రన్ సింగ్ (6), జానీ బెయిర్‌స్టో (14), శశాంక్ సింగ్ (0), సహా రోసో (22) నిరాశపర్చగా పంజాబ్ 48/4తో కష్టాల్లో పడింది. జితేశ్ శర్మ (22), అషుతోశ్ (17 నాటౌట్) తోడుగా కరన్ ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మరో ఏడు బంతులు ఉండగానే లాంఛనం ముగించాడు. రియాన్ పరాగ్ (48, 34 బంతుల్లో 6 ఫోర్లు), అశ్విన్ (28, 19 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) రాణించటంతో తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 144 పరుగులు చేసింది.

ఆదుకున్న రియాన్ : టాస్ నెగ్గిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. రాజస్థాన్ రాయల్స్ తన చివరి రెండు ఆతిథ్య మ్యాచులను గువహటిలో ఆడేందుకు రంగం సిద్ధం చేసుకుంది. కానీ కొత్త వేదిక రాయల్స్‌కు పెద్దగా కలిసి రాలేదు. భీకర ఫామ్‌లో ఉన్న బ్యాటర్ జోశ్ బట్లర్ స్వదేశం వెళ్లిపోవటంతో రాజస్థాన్ రాయల్స్ టాప్ ఆర్డర్ కాస్త బలహీనపడింది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4) నాలుగు బంతుల్లో 4 పరుగులకే వికెట్ కోల్పోయాడు. కొత్త ఓపెనర్ టామ్ (18) కాసేపు క్రీజులో నిలిచినా 23 బంతుల్లో 18 పరుగులకే పరిమితం అయ్యాడు. కొత్త బంతితో శామ్ కరన్ (2/24), అర్షదీప్ సింగ్ (1/31) నిప్పులు చెరగటంతో పవర్‌ప్లేలో రాజస్థాన్ రాయల్స్ 38/1 పరుగలే చేసింది. కెప్టెన్ సంజు శాంసన్ (18, 15 బంతుల్లో 3 ఫోర్లు) ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఈ సమయంలో లోకల్ స్టార్ రియాన్ పరాగ్ (48) మెప్పించాడు. రవిచంద్రన్ అశ్విన్ (28)తో కలిసి కీలక భాగస్వామ్యం నమోదు చేశాడు. ఆరు ఫోర్లతో మెరిసిన రియాన్ పరాగ్ 48 పరుగులు సాధించాడు. కీలక బ్యాటర్లు ధ్రువ్ జురెల్ (0), రోవ్‌మాన్ పావెల్ (4) సహా ఫెరీరా (7) నిరాశపరిచారు. ఆఖర్లో ట్రెంట్ బౌల్ట్ (12) రెండు ఫోర్లతో మెరిశాడు. 20 ఓవర్లలో 9 వికెట్లకు రాజస్థాన్ రాయల్స్ 144 పరుగులే చేసింది. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో శామ్ కరణ్, హర్షల్ పటేల్ సహా స్పిన్నర్ రాహుల్ చాహర్ రెండేసి వికెట్లతో రాయల్స్ బ్యాటర్ల దూకుడుకు ముకుతాడు వేశారు.

# రిటైర్‌మెంట్ ప్రకటించిన భారత ఫుట్‌బాల్ దిగ్గజం సునీల్ ఛెత్రి

భారత్‌కు చెందిన ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజం, భారత ఫుట్‌బాల్ జట్టు కెప్టెన్ సునీల్ ఛెత్రి రిటైర్‌మెంట్ ప్రకటించాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ నుంచి తాను రిటైర్ అవుతున్నానని ఛెత్రి ప్రకటించారు. వచ్చే నెల 6న కోల్‌కతాలో కువైట్‌తో జరగనున్న ఫిఫా వరల్డ్ కప్ అర్హత మ్యాచ్చే తనకు ఆఖరి మ్యాచ్ అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సునీల్ ఛెత్రి తన సోషల్ మీడియా ఖాతాల్లో ఒక వీడియోను పోస్టు చేశారు. సునీల్ ఛెత్రి తన 20 ఏళ్ల కెరీర్‌లో భారత్ తరపున 145 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. కెరీర్ మొత్తంలో 93 గోల్స్ సాధించాడు. సునీల్ ఛెత్రి పోస్టు చేసిన 9.51 నిమిషాల నిడివిగల ఎమోషన్ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. తన వీడియోకు ఛెత్రి 'ఐ ఉడ్ లైక్ టు సే సమ్‌థింగ్' అనే క్యాప్షన్‌ను జతచేశాడు.



# ఈషా, మనుకు పారిస్ ఒలింపిక్ బెర్త్‌లు

- పురుషుల విభాగంలో మరో ఇద్దరు కూడా..
- ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్



భోపాల్: పారిస్ ఒలింపిక్స్‌కు మరో ఇద్దరు భారత షూటర్లు అర్హత సాధించారు. ఎంపి షూటింగ్ ఆకాడమీలో జరిగిన 25మీ. మహిళల పిస్టల్ విభాగంలో ఈ రెండు బెర్తులు భారత్‌కు దక్కాయి. సోమవారం జరిగిన 25మీ. మహిళల పిస్టల్ విభాగంలో ఈషా సింగ్, మను బకర్‌తోపాటు అనీష్ భన్వాలా, విజరు వీర్ సింగ్‌లు కూడా ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. మహిళల 25మీ. పిస్టల్ విభాగంలో ఇషా అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి ఒఎస్‌టి టి-3లో 43పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక మను 40పాయింట్లతో రెండోస్థానంలో, రిథమ్ సాంగ్వాన్ మూడోస్థానంలో నిలిచారు. ఇక పురుషుల 25మీ. పిస్టల్ కేటగిరీలో అనీష్ భన్వాలా, ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజరు వీర్ సింగ్ మొత్తం 36పాయింట్లతో ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**